వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 60 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-

# మోగిన స్థానిక నగారా

## మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు

**రెండు విడతల్లో నిర్వహణ**
**ఆ తర్వాత మూడు విడతల్లో సర్పంచి ఎన్నికలు**
**అక్టోబర్ 9 నుంచి తొలివిడత నామినేషన్ల స్వీకరణ**
**నవంబర్ ఎనిమిదో తేదీతో ముగియనున్న ఎన్నికల ప్రక్రియ**
**తెలంగాణలో రూరల్ ఓటర్ల సంఖ్య 1,67,03,168**
**సుప్రీం కోర్టు ఆదేశాలతో 14 ఎంపీటీసీలకు, 27 జీపీలకు ఎన్నికల్లేవు**




**ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ ఇదే..**

| ఎన్నికల ప్రక్రియ | తొలి విడత | తుది విడత |
|---|---|---|
| నామినేషన్ల స్వీకరణ ప్రారంభం | 09.10.25 | 13.10.25 |
| నామినేషన్లకు తుదిగడువు | 11.10.25 | 15.10.25 |
| నామినేషన్ల పరిశీలన | 12.10.25 | 16.10.25 |
| నామినేషన్ల తిరస్కరణపై అప్పీల్ | 13.10.25 | 17.10.25 |
| అభ్యంతరాలున్న నామినేషన్ల పరిశీలన | 14.10.25 | 18.10.25 |
| నామినేషన్ల విత్‌డ్రాకు అవకాశం | 15.10.25 | 19.10.25 |
| అభ్యర్థుల తుది జాబితా ప్రకటన | 15.10.25 | 19.10.25 |
| పోలింగ్ తేదీ | 23.10.25 | 27.10.25 |
| రీపోలింగ్ | ఎన్నికల సంఘం నిర్ణయం మేరకు | ఎన్నికల సంఘం నిర్ణయం మేరకు |
| కౌంటింగ్ | 11.11.25 | 11.11.25 |

**హైదరాబాద్ - ప్రజా స్వేచ్ఛ**


స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగింది. తొలుత రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణికుముదిని ప్రకటించారు. ఆ తర్వాత వెంటనే మూడు దశల్లో సర్పంచి ఎన్నికలు నిర్వహి స్తామని వెల్లడించారు. సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు స్థానిక ఎన్నికల నిర్వహణకు ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. సోమవారం నుంచే రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు సంబంధించి తొలి విడత ఎన్నికల ప్రక్రియ అక్టోబర్ తొమ్మిదో తేదీన ప్రారంభమై నవంబర్ 11వ తేదీన ముగుస్తుందనీ, రెండో విడత ఎన్నికల ప్రక్రియ 13.10.25న ప్రారంభమై 11.11.25న పూర్తవు తుందని వివరించారు. గ్రామపంచాయతీ ఎన్నికలను మూడు దశల్లో నిర్వహిస్తామని వెల్లడించారు. తొలివిడత ఎన్నికల ప్రక్రియ 17.10.25న ప్రారంభమై 31.10.25న పూర్తవుతుందనీ, రెండో విడత ఎన్నికల ప్రక్రియ 21.10.25న మొదలై 04.11.25న పూర్తవుతుందనీ, మూడో విడత ప్రక్రియ 25.10.25న ప్రారంభమై 08.11.25న ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని వివరించారు. జీపీ ఎన్నికలకు 15,522 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు సంబంధించి 15,302 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఒక్కో దశ ఎన్నికల ప్రక్రియ 15 రోజుల్లో ముగిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన, తదితర అధికారులు పాల్గొన్నారు. జిల్లాల ఎన్నికల అధికారులు రిజర్వేషన్లకు సంబంధించిన డేటా తమకు అందజేశారని తెలిపారు. దానికి సంబంధించిన గెజిట్‌లు కూడా విడుదల చేశారని చెప్పారు. ఈసీఐ నుంచి ఎలక్ట్రోరల్ జాబితాను తెప్పించుకుని పంచాయతీలు, ఎంపీటీసీ స్థానాల వారీగా ఓటర్ల జాబితాను ఈ నెల పదో తేదీ నాటికి ఫైనల్ చేశామని తెలిపారు. జులై 15 వరకు సవరించిన ఓటర్ల జాబితా డేటా ఆధారంగా మండలాల వారీగా ఎంపీడీఓలు, డీపీఓల ద్వారా ముసా యిదా డ్రాఫ్టులు విడుదల చేశారని తెలిపారు. వర్షాల సమయంలోనూ ఓటర్ల జాబితా రూపొందిం చేందుకు ఎన్నికల అధికారులు కష్టపడ్డారని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఓటర్లు, పోటీచేసే అభ్యర్థులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మీడియా సహకరించాలనీ, ఎన్నికల సమాచారాన్ని ఎప్పటిక ప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.బ్యాలెట్ పద్ధతిలోనే బ్యాలెట్ పద్ధతిలోనే స్థానిక ఎన్నిలను రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహించనున్నది. ఒకేసారి ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచి ఎన్నికలు నిర్వహిస్తున్న తరుణంలో అవసరాల రీత్యా బ్యాలెట్ బాక్సులను గుజరాత్, కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి కూడా తెప్పిస్తున్నది.


తొలి విడతలో 1998 పంచాయతీలకు, రెండో విడతలో 5414 పంచాయతీలకు, మూడో విడతలో 5321 పంచాయతీలకు ఎన్నికలు జరుగనున్నాయి. సర్పంచి, వార్డు మెంబర్ల నామినేషన్ల స్వీకరణకు ప్రతి విడతలోనూ రెండు రోజుల సమయాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం కేటాయించింది. ఆ రెండు రోజుల పాటు ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లను అధికారులు స్వీకరిస్తారు. నామినేషన్లు తిరస్కరణకు గురి అయితే అప్పీల్ చేయడానికి ఒకరోజు, పరిష్కరించడానికి ఒకరోజు సమయాన్ని ఎన్నికల సంఘం వెచ్చించనున్నది. ప్రతి విడతలోనూ గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుంది. తదనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. అదే రోజు ఫలితాన్ని డిక్లేర్ చేస్తారు. ఒకవేళ అనివార్య పరిస్థితుల్లో ఫలితం తేలకుంటే మరుసటిరోజు ప్రకటిస్తారు.

**ఇక్కడ స్థానిక ఎన్నికల్లేవ్..**

సుప్రీం కోర్టు తీర్పు ఆదేశాల మేరకు 14 ఎంపీటీసీ, 27 గ్రామ పంచాయతీ, 246 వార్డులకు ఎన్నికల నిర్వహించట్లేదని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ములుగు జిల్లా మంగపేటలోని అన్ని పంచాయతీలు, ఎంపీటీసీ, వార్డు స్థానాలు అందులో ఉన్నాయి. కరీంనగర్ జిల్లాలోని వి.సైదాపూర్ మండలంలోని కుర్మపల్లి, రామచంద్రాపురం పంచాయతీలకు కూడా సర్పంచి, వార్డు మెంబర్ ఎన్నికలు ఉండవు.

14 ఎంపీటీసీ స్థానాలివే..: ఎన్నికలు జరగని ఎంపీటీసీ స్థానాల జాబితాలో మంగపేట మండలంలోని కమలాపురం-1, కమలాపురం-2, కమలాపురం-3, మంగపేట, నర్సాపూర్‌బోరె, కోమటిపల్లి, చెరుపల్లి, తిమ్మమంపేట, మల్లూరు, నర్సింహాసాగర్, రమణక్కపేట, రాజుపేట, కత్తిగూడెం, దొమ్మెడ ఉన్నాయి.





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్
నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






హైదరాబాద్ | సంచిక : 60 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-




# మోగిన స్థానిక ఎన్నికల నగారా

## బిసి రిజర్వేషన్ల జీవో విడుదలతో లైన్ క్లీయర్

- మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహణ
- తొలుత ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు
- తరవాత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కుముదిని




**హైదరాబాద్,**


తెలంగాణలో స్థానిక ఎన్నికలకు నగారా మోగింది. బిసి రిజర్వేషన్లపై భారీ కసరత్తు జరిగినా చివరకు 42 శాతం బిసి రిజర్వేషన్లకు జివో విడుదల కావడంతో స్థానికఎన్నికలకు అడుగులు పడ్డాయి. ఈ క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూల్ ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో 565 మండలాల్లో 5,749 ఎంపీటీసీ, 656 జడ్పీటీసీ స్థానాలకు, 12,733 గ్రామపంచాయతీలు, 1లక్షా12వేల288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ప్రకటించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని వివరాలు వెల్లడించారు. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

-మిగతా 3లో









# ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీకి ట్రంప్ షాక్..

- ఇకపై సినిమాలపై 100శాతం సుంకాలు..!

**న్యూఢిల్లీ,**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే భారత ఎగుమతులపై 50శాతం సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా మరో నిర్ణయం తీసుకున్నారు. దాంతో భారతీయ చిత్రాలపై భారీ ప్రభావం పడనున్నది. అమెరికా వెలుపల నిర్మించే సినిమాలపై సుంకాలు అమలు చేయనున్నట్లు హెచ్చరించారు. వందశాతం సుంకాలను విధించనున్నట్లు ప్రకటించారు. విదేశీ సినిమాలపై వందశాతం సుంకాలు అమలుకానున్నాయి. 'మా సినిమా నిర్మాణ వ్యాపారాన్ని అమెరికా నుంచి.. ఇతర దేశాలను ఓ శిశువు నుంచి మిఠాయిని తొలగించినట్లుగా దొంగిలించాయని ఆయన ఆరోపించారు. బలహీనమైన, అసమర్థ గవర్నర్‌తో ఉన్న కాలిఫోర్నియా ముఖ్యంగా తీవ్రంగా దెబ్బతింది అంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. ఈ దీర్ఘకాల, ఎప్పటికీ అంతం కాని సమస్యను పరిష్కరించడానికి తాను అమెరికా వెలుపల నిర్మించే అన్ని సినిమాలపై 100శాతం సుంకం విధించనున్నట్లు పేర్కొన్నారు. విదేశీ సినిమాలతో అమెరికన్ సినిమా పరిశ్రమకు 'జాతీయ ముప్పు'గా

-మిగతా 3 లో

# గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

## సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం ముందంజ

- ప్రభుత్వంపై బీఆర్ఎస్ బురద జల్లుతూ విమర్శలు
- మండిపడ్డ డీప్యూటి సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,**

బీఆర్ఎస్ పార్టీ తమపై బురద చల్లే ప్రయత్నం చేస్తోందని, కానీ రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాలకు తెలుసునని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పెద్దలు 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేస్తే ప్రణాళికా ప్రకారం వాటిని సరి చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వారి హృదయాలకు,

-మిగతా 3లో



# గిన్నిస్ రికార్డు సాధించిన తెలంగాణ బతుకమ్మ

- 63 అడుగుల ఎత్తయిన భారీ బతుకమ్మ ఏర్పాటు
- ఒకేసారి 1354 మంది మహిళలతో బతుకమ్మ వేడుకలు
- ఈ కార్యక్రమానికి మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు హాజరు

**హైదరాబాద్,**

హైదరాబాద్ సరూర్‌నగర్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించింది. అతిపెద్ద జానపద నృత్యంగా, అతిపెద్ద బతుకమ్మగా రికార్డు సృష్టించింది. గిన్నిస్ రికార్డు సాధనే లక్ష్యంగా సరూర్‌నగర్ స్టేడియంలో సోమవారం బతుకమ్మ కార్యక్రమం నిర్వహించారు. 63 అడుగుల ఎత్తయిన భారీ బతుకమ్మ ఏర్పాటు చేశారు. ఒకేసారి 1354 మంది మహిళలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్

-మిగతా 3లో

# స్థానికంలో కాషాయ జెండా ఎగురవేస్తాం


- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారు
- రెండేళ్లకే కాంగ్రెస్ మీద ప్రజలకు విరక్తి కలిగింది
- పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వం మీద ప్రజలు విసిగిపోయారు
- బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు



**హైదరాబాద్,**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారని బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆలస్యమైనా తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తుందని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు రాష్ట్రపతి, గవర్నర్‌ల పేరిట కాలయాపన చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రెండేళ్లకే కాంగ్రెస్ మీద ప్రజలకు విరక్తి

-మిగతా 3లో



# లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు షాక్..

- ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన కెనడా..!

**న్యూఢిల్లీ,**

కెనడా ప్రభుత్వం బిష్ణోయ్ గ్యాంగ్‌కు షాక్ ఇచ్చింది. బిష్ణోయ్ గ్యాంగ్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. ఈ మేరకు కెనడా ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఒక నిర్దిష్ట సమాజాన్ని లక్ష్యంగా చేసుకుని.. బెదిరింపులకు బెదిరింపు వాతావరణాన్ని సృష్టించే.. హింస, ఉగ్రవాద చర్యలకు కెనడాలో చోటు లేదని ప్రకటనలో ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు పబ్లిక్ సేఫ్టీ మినిస్టర్ గ్యారీ ఆనంద్ సంగారి కెనడా ప్రభుత్వం బిష్ణోయ్ గ్యాంగ్‌ను క్రిమినల్ కోడ్ కింద ఉగ్రవాద సంస్థ జాబితాలో చేర్చిందని ప్రకటించారు. కెనడాలోని ప్రతి వ్యక్తికి వారి ఇంట్లో, సమాజంలో సురక్షితంగా ఉండే హక్కు ఉందని.. బిష్ణోయ్ గ్యాంగ్ భయం, హింస ద్వారా కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకుంటుందని ఆరోపించారు. ఈ ముఠాను ఉగ్రవాద జాబితాలో ఉంచడం వల్ల వారి నేరాలను అరికట్టడానికి, సమాజంలో భద్రతను నిర్ధారించడానికి

-మిగతా 3 లో



# పాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పీవోకేలో నిరసనలు..

- మౌలిక సంస్కరణలు కోరుతూ అవామీ యాక్షన్ కమిటీ నిరసనలకు పిలుపు
- ఇంటర్నెట్ సేవలు బంద్

**న్యూఢిల్లీ**

పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉద్రిక్తతలు తలెత్తాయి. పీవోకేలో ప్రధాని షెహ్‌బాబ్ షరీఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మౌలిక సంస్కరణలు కోరుతూ అవామీ యాక్షన్ కమిటీ నిరసనలకు పిలుపునిచ్చింది. దీంతో పెద్ద సంఖ్యలో ప్రజలు రోడ్లపైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు.షటర్–డౌన్.. వీల్–జామ్' పేరుతో అవామీ యాక్షన్ కమిటీ పీవోకేలో సమ్మెకు పిలుపునిచ్చింది. ?వేల సంఖ్యలో ప్రజలు నిరసనల్లో పాల్గొన్నారు

-మిగతా 3లో

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు

## ఆరు గ్యారెంటీలతో మోసం చేసిన రేవంత్ సర్కార్

- కాంగ్రెస్ మోసాన్ని గ్రహించిన రాష్ట్ర ప్రజలు
- ఏ ఎన్నికలు వచ్చినా గెలిచి తీరుతాం : కేటీఆర్



**హైదరాబాద్,**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరితోపాటు పలువురు వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్సీ ఎల్.రమణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..

-మిగతా 3లో

# నగరంలో పేదలకు రూ.5కే అల్పాహారం

- రెండుచోట్ల ప్రారంభించిన మంత్రి పొన్నం



**హైదరాబాద్,-**

హైదరాబాద్‌లోని పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో ప్రభుత్వం 'ఇందిరా క్యాంటీన్' పథకాన్ని రేవంత్ సర్కార్ ప్రారంభించింది. ఈ పథకం ద్వారా కేవలం ఐదు రూపాయలకే అల్పాహారం, ఐదు రూపాయలకే మధ్యాహ్న భోజనం అందించనున్నారు. మోతీనగర్, మింట్ కాంపౌండ్ ప్రాంతాల్లో ఈ క్యాంటీన్లను జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ కూడా పాల్గొన్నారు.ఈ పథకం కింద ఒక్కో అల్పాహారంపై జీహెచ్ఎంసీ రూ. 14, మధ్యాహ్న భోజనంపై రూ. 24.83 భరించనుంది. దీని వల్ల ఒక్కో వ్యక్తిపై నెలకు సుమారు రూ. 3,000 ఆర్థిక భారం

-మిగతా 3 లో

# ఉద్దేశపూర్వకంగానే విజయ్ ఆలస్యంగా వచ్చారు..!

## పోలీసుల ఎఫ్ఐఆర్‌లో కీలక విషయాలు..!

**న్యూఢిల్లీ - ప్రజా స్వేచ్ఛ**

తమిళనాడు కరూర్‌లో టీవీకే ర్యాలీలో శనివారం తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఇప్పటి వరకు 41 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మంది గాయపడ్డారు. ఈ ఘటనకు పార్టీ చీఫ్, నటుడు దళపతి విజయ్ ఉద్దేశపూర్వకంగా ఆలస్యంగా రావడమే కారణమని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నట్లుగా జాతీయ మీడియాలో వచ్చాయి. జాతీయ మీడియా కథనం ప్రకారం.. శనివారం కరూర్‌లో జరిగిన రోడ్ షోకు ఆలస్యంగా వచ్చారని.. ఆయన అనుమతి లేకుండా అనేక చోట్ల ర్యాలీలు నిర్వహించినట్లుగా ఎఫ్ఐఆర్‌లో పోలీసులు పేర్కొన్నారు. ఈ సమయంలో పార్టీ కార్యకర్తలు, సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో గుమిగూడారని.. గందరగోళానికి దారి తీసిందన్నారు. ఈ విషయంలో పోలీసులు హెచ్చరించినా పార్టీ అధికారులు వాటిని పట్టించుకోలేదని తెలిపారు. కార్యకర్తలు పైకప్పులు,



చెట్ల కొమ్మలపై కూర్చున్నారని ఎఫ్ఐఆర్‌లో పోలీసులు ప్రస్తావించారు. అకస్మాత్తుగా జనం కుప్పకూలిపోయారని.. చాలామంది ఊపిరాడక మరణించినట్లు తెలిపారు. కరూర్ జిల్లా కార్యదర్శి మథియలగన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాసి ఎన్ ఆనంద్, జాయింట్ సెక్రటరీ సీటీఆర్ నిర్మల్ కుమార్‌లపై భారత శిక్షాస్మృతిలోని 105, 110, 125, 223 తమిళనాడు ప్రజా ఆస్తి చట్టంలోని సెక్షన్ 3 కింద పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. విజయ్ తన రాజకీయ శక్తిని ప్రదర్శించేందుకు.. పెద్ద సంఖ్యలో జనాలను రప్పించేందుకు నాలుగు గంటలు ఆలస్యంగా వచ్చారని.. జనం వేడి, దాహం, నీటి కొరతతో పరిస్థితి మరింత దిగజారిందని పేర్కొన్నారు. కరూర్ తొక్కిసలాటకు సంబంధించి పుకార్లు వ్యాప్తి చేసినందుకు తమిళనాడు పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు. వారిలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పెరుంబాక్కంకు చెందిన సహాయం (38), మంగడుకు చెందిన శివనేశ్వరన్ (టీవీకే సభ్యుడు), టీవీకే 46వ వార్డు కార్యదర్శి అవడికి చెందిన శరత్‌కుమార్ (32) ఉన్నారు. ఈ వ్యక్తులు సోషల్ మీడియాలో, స్థానికంగా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని, ఇది పరిస్థితిని మరింత తీవ్రతరం చేసే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.

# దూసుకెళ్తున్న అరట్టై..

### నిజంగా ఇది వాట్సాప్ కిల్లర్ అవుతుందా!

**న్యూఢిల్లీ - ప్రజా స్వేచ్ఛ**

ఇప్పుడు మెసేజ్‌లు చేయాలన్నా.. ఫొటోలు, వీడియోలు షేర్ చేయాలన్నా అందరూ వాడుతున్న యాప్ వాట్సాప్. మెట్రో సిటీల్లోని కార్పొరేట్ బిజినెస్‌ల నుంచి పల్లెటూళ్లలో పొలం పనులు చేసుకునే రైతన్నల దాకా వాట్సాప్‌నే వాడుతున్నారు. కానీ ఇప్పుడు ఈ వాట్సాప్‌నకు పోటీగా ఒక యాప్ విపరీతంగా క్రేజ్ తెచ్చుకుంటుంది. అదే 'అరట్టై యాప్'. కొద్దిరోజులుగా దీనికి యూత్‌లో విపరీతమైన క్రేజ్ వస్తోంది. అది ఎలా ఉందంటే.. రోజుకు 3వేల సైన్‌అప్స్ నుంచి ఒక్కసారిగా 3.5 లక్షలకు చేరింది. అంటే ఈ మెసేజింగ్ యాప్ ఇప్పుడు వంద రెట్ల వృద్ధి సాధించింది. అందుకే దీన్ని చాలామంది వాట్సాప్ కిల్లర్‌గా పిలుస్తున్నారు. మరీ యాప్‌నకు ఒక్కసారిగా ఎందుకింత క్రేజ్ వచ్చింది? ఈ యాప్ స్పెషాలిటీ ఏంటి ఇప్పుడు తెలుసుకుందాం..

**అసలు అరట్టై అంటే ఏంటి?**

తిమిళంలో అరట్టై అంటే మాట్లాడుకోవడం అని అర్థం. వ్యక్తిగత మెసేజ్‌లతో పాటు గ్రూప్‌చాట్, ఆడియో, వీడియో కాల్స్ షేర్ చేసుకోవడం కోసం ఈ యాప్‌ను




తీసుకొచ్చారు. జోహో కార్పొరేషన్ ఈ యాప్‌ను రూపొందించింది. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానం ఉపయోగించుకుని ఈ యాప్‌ను తయారుచేశారు.

**ఒక్కసారిగా ఎందుకు క్రేజ్ వచ్చింది?**

నిజానికి ఈ యాప్ 2021లోనే విడుదలైంది. కానీ రీసెంట్‌గా ఈ యాప్‌నకు విపరీతమైన క్రేజ్ వచ్చింది. దీనికి స్వదేశీ పరిజ్ఞానాన్ని ప్రోత్సహించాలని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పిలుపునివ్వడం ఒక కారణంగా చెప్పొచ్చు. స్వదేశీ డిజిటల్ సొల్యూషన్స్‌ను వాడాలని ఆయన పిలుపునిచ్చిన తర్వాత క్రేజ్ వచ్చిన యాప్‌ల్లో అరట్టైనే నంబర్‌వన్ పొజిషన్‌లోకి వచ్చింది. ఈ యాప్ సోషల్‌మీడియాలోనూ తెగ వైరల్‌గా మారింది. దీంతో కేవలం మూడు రోజుల్లోనే ఈ యాప్‌లో సైన్‌అప్ అయ్యే యూజర్ల సంఖ్యలో 100 శాతం వృద్ధి వచ్చింది. అంతకుముందు రోజుకు 3వేల సైన్‌అప్‌లు ఉండగా.. ఆ తర్వాత 3.5లక్షలకు చేరింది. ఈ విషయాన్ని అరట్టై యాప్ కో ఫౌండర్ శ్రీధర్ వెంబు స్వయంగా తన ట్విట్టర్(ఎక్స్) ఖాతాలో వెల్లడించారు. ఈ గ్రోత్ మరో 100 రెట్లు పెరిగినా సరే సరిపోయేలా సర్వర్లను ఎక్స్‌పాండ్ చేస్తున్నామని తెలిపారు.

**ఈ యాప్ ఫీచర్స్ ఏంటి?**

వాట్సాప్ యాప్‌తో పోలిస్తే అరట్టైలో కొత్త ఫీచర్లు ఏమీ లేవు. కాకపోతే యూజర్లకు కావాల్సిన ప్రధాన ఫీచర్లు అయినా టెక్ట్స్, మీడియా ఫైల్ షేరింగ్ ఆప్షన్స్ ఉన్నాయి. అలాగే ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్షన్‌తో ఆడియో, వీడియో కాల్స్ చేసుకునే సదుపాయం కలదు. స్టోరీస్ కూడా పోస్టు చేసుకోవచ్చు. ఒకేసారి ఒకటి కంటే ఎక్కువ డివైజ్‌లలో దీన్ని లాగిన్ చేసుకోవచ్చు. డెస్క్‌టాప్ యాప్స్, ఆండ్రాయిడ్ టీవీ ఇంటిగ్రేషన్ కలదు. ఇక యాప్ క్రియేటర్స్‌కు, బిజినెస్ కంపెనీలకు మంచి ఉపయోగకరమనే చెప్పొచ్చు. తమ ఛానళ్ల ద్వారా అప్‌డేట్స్ షేర్ చేసుకునే అవకాశం ఈ యాప్‌లో కల్పించారు. ఈ యాప్‌కు మొగ్గు చూపడానికి మరో కారణం ప్రైవసీ. ఇందులో యూజర్ డేటాను మానిటైజ్ చేయబోమని జోహో కంపెనీ చెప్పడం యూజర్లను తెగ ఆకట్టుకుంటుంది.

# హామీలను నెరవేర్చడంలో విఫలమైన కేంద్రం

### జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా

**శ్రీనగర్- ప్రజా స్వేచ్ఛ**

జమ్ముకాశ్మీర్, లడఖ్ రాష్ట్ర హోదాలపై ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని కేంద్రాన్ని జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మండిపడ్డారు. రాష్ట్ర హోదాను పునరుద్ధరించడంలో జాప్యం చేయడం ద్వారా అవిశ్వాసాన్ని పెంచడం ద్వారా జమ్ముకాశ్మీర్, లడఖ్ రెండింటికీ ద్రోహం చేసిందని అన్నారు. కేంద్రం తన సొంత రోడ్‌మ్యాప్‌ను అనుసరించడంలో విఫలమైందని, 'అసాధ్యమైన' హామీలతో రెండు రాష్ట్రాలను తప్పుపట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లడఖ్ కౌన్సిల్ ఎన్నికల సమయంలో లడఖ్‌ను ఆరవ షెడ్యూల్‌లో చేర్చుతామని



హామీ ఇచ్చిందని అన్నారు. అయితే అది అసాధ్యం అని అందరికీ తెలుసు. ఒకవైపు చైనాతో, మరోవైపు పాకిస్తాన్‌తో సరిహద్దులను కలిగి ఉన్న ప్రాంతానికి గణనీయమైన రక్షణ అవసరమని అన్నారు. ఎన్నికల కోసం తప్పుడు వాగ్దానాలు చేశారని మండిపడ్డారు. లడఖ్ నేతల పట్ల, ముఖ్యంగా వాతావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ పట్ల కేంద్రం భిన్నమైన వైఖరి ప్రదర్శించడాన్ని కూడా విమర్శించారు. గతంలో ప్రధానిని పర్యావరణ యోధుడిగా కొనియాడారని, 2019లో కేంద్రపాలిత ప్రాంతం (యుటి) హోదా కల్పించి, అక్కడి ప్రజల కలలను నెరవేర్చినందుకు కృతజ్ఞతలు తెలిపినపుడు ఎవరూ తప్పుపట్టలేదని అన్నారు. అటువంటి పెద్దమనిషికి అకస్మాత్తుగా ఈరోజు పాకిస్తాన్‌తో సంబంధాన్ని గుర్తించామని చెప్పారని ఇప్పుటికిప్పుడు గుర్తించారని కేంద్రాన్ని నిలదీశారు. మొదట డీలిమిటేషన్, తర్వాత ఎన్నికలు, చివరకు రాష్ట్రహోదా కల్పిస్తామని, ఇది మూడు దశల ప్రక్రియ అని మొదట్లో చెప్పారని అన్నారు. డీలిమిటేషన్, ఎన్నికలు రెండూ కూడా పూర్తయ్యాయని, కానీ రాష్ట్ర హోదా హామీ ఎందుకు నిలిచిపోయిందని ప్రశ్నించారు.

# విమానం చక్రంలో వ్యక్తి మృతదేహం..

### తనిఖీ సందర్భంగా గుర్తింపు

**వాషింగ్టన్ - ప్రజా స్వేచ్ఛ**

విమానం చక్రంలోని ల్యాండింగ్ గేర్ వద్ద వ్యక్తి మృతదేహం కనిపించింది. సాధారణ తనిఖీ సందర్భంగా సిబ్బంది దీనిని గుర్తించారు. ఈ సంఘటనపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ 777-200ఈఆర్ విమానం జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ విమానాశ్రయం నుంచి బయలుదేరి సెప్టెంబర్ 27న నార్త్ కరోలినాలోని షార్లెట్ డగ్లస్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అయ్యింది. రెండు రోజులుగా




ఆ ఎయిర్‌పోర్ట్‌లోని హ్యాంగర్‌లో అది నిలిచి ఉన్నది.కాగా, సెప్టెంబర్ 28 ఆదివారం ఉదయం 9 గంటల తర్వాత సాధారణ నిర్వహణ తనిఖీల సమయంలో ఆ విమానాన్ని సిబ్బంది పరిశీలించారు. ఈ సందర్భంగా విమానం టైర్ వద్ద ఉన్న ల్యాండింగ్ గేర్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కనిపించింది. అక్కడ దాక్కున్న ఆ వ్యక్తి చనిపోయినట్లుగా అధికారులు భావిస్తున్నారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# యుపిలో మరో కులదురహంకార హత్య

### 17 ఏళ్ల బాలికను కాల్చి చంపిన తండ్రి




**ముజఫర్‌నగర్ - ప్రజా స్వేచ్ఛ**

బిజెపి పాలిత ఉత్తరప్రదేశ్‌లో మరో కుల దురహంకార హత్య చోటు చేసుకుంది. దేశవ్యాప్తంగా బాలికల దినోత్సవం నిర్వహించుకున్న ఆదివారంనాడే షామ్లి జిల్లా కంఢ్లా పోలీస్‌స్టేషన్ పరిధి అంబేహ్తా గ్రామంలో 17 ఏళ్ల బాలికను తండ్రి తుపాకీతో కాల్చిచంపాడు. సొంతింట్లో పై అంతస్తులో జరిగిన ఈ హత్యలో బాలిక 15 ఏళ్ల సోదరుడి ప్రమేయం కూడా ఉందని జిల్లా ఎస్‌పి ఎన్‌పి సింగ్ తెలిపారు. తండ్రి, సోదరుడిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. బాలికను హత్య చేసినట్లు తండ్రి అంగీకరించాడన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించినట్లు చెప్పారు. స్థానికుల కథనం ప్రకారం.. ఇంటర్ చదువుతున్న బాలిక అదే ప్రాంతానికి చెందిన ఒక అబ్బాయితో చాటింగ్ చేస్తుండగా గమనిం చిన తండ్రి ఈ దారుణానికి తెగబడ్డాడు.

# అమెరికాలోని చర్చిలో కాల్పులకలకలం..

### నలుగురు మృతి ..
### మరో ఎనిమిది మందికి గాయాలు



**వాషింగ్టన్: - ప్రజా స్వేచ్ఛ**

అమెరికాలో ఆదివారం కాల్పులు కలకలం సృష్టించాయి. మిషిగన్‌లోని ఓ చర్చిలో దుండగుడు జరిపిన కాల్పుల్లో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు. మిషిగన్ రాష్ట్రంలోని గ్రాండ్ బ్లాంక్‌లోగల మోర్మాన్ చర్చిని కారుతో ఢకొట్టిన ఓ దుండగుడు కాల్పులకు తెగబడ్డాడు. అనంతరం నిప్పుపెట్టాడు. చర్చి మంటల్లో చిక్కుకుపోవడంతో ఆ ప్రాంతంలో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. ఆ సమయంలో చర్చిలో వందల మంది ఉన్నారు. ఈ ఘటనలో నలుగురు అక్కడికక్కడే చనిపోయారు. ఎనిమిదిమంది గాయపడ్డారని, నిందితుడు హతమయ్యాడని పోలీసులు చెప్పారు.

నిందితుడిని థామస్ జాకబ్ స్యాన్‌ఫోర్డ్ (40)గా గుర్తించామని, అతడు గతంలో యుఎస్ మెరైన్‌లో పనిచేశాడని తెలిపారు. ఈ ఘటనలో ఎంతమంది గాయపడ్డారనే విషయమై పోలీసులు స్పష్టత నివ్వడం లేదు. ఈ ఘటనను అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ఖండించారు. దేశంలోని క్రిస్టియన్లను లక్ష్యంగా చేసుకుని దాడికి పాల్పడ్డారని చెప్పారు. ఇలాంటి హింసాత్మక ఘటనలు వెంటనే ఆగిపోవాలన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని, వారి కుటుంబాలకు సానుభూతి ప్రకటిస్తున్నట్టు తెలిపారు.

# పాకిస్థాన్ ఆర్మీ చీఫ్‌కు రాహుల్‌గాంధీ బెస్ట్ ఫ్రెండ్..

### కాంగ్రెస్ అగ్రనేతపై బీజేపీ ఫైర్



**న్యూఢిల్లీ- ప్రజా స్వేచ్ఛ**

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత అయిన రాహుల్‌గాంధీ పై బీజేపీ మండిపడింది. ఆసియాకప్ ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను మట్టికరిపించి టైటిల్ గెలిచిన భారత క్రికెట్ జట్టును రాహుల్‌గాంధీగానీ, కాంగ్రెస్ పార్టీగానీ అభినందించకపోవడాన్ని ఆ పార్టీ తప్పుపట్టింది. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ (అసిమ్ మునీర్ కు రాహుల్‌గాంధీ బెస్ట్ ఫ్రెండ్ అని బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ విమర్శించారు.ఒకవైపు క్రీడా యుద్ధరంగంలో పాకిస్థాన్‌పై భారత క్రికెట్ జట్టు ఘన విజయం సాధించి టైటిల్ గెలిచినా రాహుల్‌గాంధీగానీ, కాంగ్రెస్ పార్టీగానీ కనీసం అభినందనలు తెలియజేయలేదని, మరోవైపు కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నేతలు భారత క్రికెటర్‌లు పాకిస్థానీ క్రికెటర్‌ల విషయంలో క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించలేదని విమర్శిస్తున్నారని భండారీ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పాకిస్థాన్‌నే ఎందుకు సపోర్టు చేస్తుందని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఆయన ఒక పోస్టు పెట్టారు. నాడు ఆపరేషన్ సింధూర్ సమయంలో కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్‌నే సపోర్టు చేసిందని, ఇప్పుడు అపరేషన్ తిలక్ సమయంలోనూ పాకిస్థాన్‌నే సపోర్టు చేస్తున్నదని భండారి మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్‌కు బీ-టీమ్ అని విమర్శించారు.

# ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీకి ట్రంప్ షాక్..

(మొదటి తరువాయి)

ట్రంప్ భావిస్తూ ట్రంప్ మే ఇలాంటి ప్రకటన చేశారు.ఇదిలా ఉండగా.. గతంలో ట్రంప్ అమెరికాలో షూటింగ్ జరుపుకోని సినిమాలపై ఏకంగా వందశాతం సుంకాలు విధించనున్నట్లు గతంలో ప్రకటించారు. పలువురు నిర్మాతలతో హాలీవుడ్ నష్టపోతుందన్న ట్రంప్ విదేశాల్లో చిత్రీకరణ జరిపి.. అమెరికాలో రిలీజ్ అయ్యే చిత్రాలపై వెంటనే 100 శాతం సుంకాలను విధించాలని యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ కు ఆదేశాలు జారీ చేశారు. అమెరికా చలన చిత్ర పరిశ్రమను పునరుద్ధించడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ సమయంలో ట్రంప్ ప్రకటించారు. అయితే, చాలా దేశాలు అమెరికన్ స్టూడియోలు, చిత్రనిర్మాతలను ఆకర్షించేందుకు ప్రోత్సాహకాలను అందిస్తున్నాయి. ఇది అమెరికా ఆర్థిక, జాతీయ భద్రతకు ముప్పు కలిగించడమేనని ట్రంప్ అన్నారు. అమెరికన్ సినిమా ఇండస్ట్రీ చాలా వేగంగా తగ్గుతోందని.. మళ్లీ అమెరికా గడ్డపై సినిమాల షూటింగ్ జరగాల్సిన రోజులు రావాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, ఇటీవల కాలంలో సినిమా, టెలివిజన్ నిర్మాణం హాలీవుడ్ నుంచి యూకే, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి దేశాలకు తరలిపోతున్నాయి. ఆయా దేశాలు పన్ను ప్రోత్సాహకాలు ఇస్తున్నాయి. దాంతో ఆయా దేశాలకు సినిమా రంగం తరలిపోతున్నది. దాంతో షూటింగ్ ఖర్చు తగ్గుతుంది. కొన్ని సినిమాలు ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో జరుగుతుంటాయి. ఈ క్రమంలో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా భావిస్తున్నారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద చిత్ర మార్కెట్ చైనాకు ఉంది. ఇదిలా ఉండగా.. అమెరికాలో భారతీయ సినిమాలు పెద్ద సంఖ్యలో విడుదలవుతుంటాయి. తెలుగు సినిమాలు సైతం విడుదలయ్యే విషయం తెలిసిందే. ట్రంప్ నిర్ణయంతో తెలుగు సినిమా ఇండస్ట్రీపై సైతం ప్రభావం పడే అవకాశం ఉంది. అక్కడ సినిమా విడుదల చేయాలంటే ఇకపై వందశాతం పన్ను చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉండగా.. ఇటీవల ట్రంప్ భారత ఫార్మా ఉత్పత్తులపై అక్టోబర్ ఒకటి నుంచి వందశాతం శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికాలో తయారయ్యే ఫార్మా ఉత్పత్తులకు మాత్రం సుంకాలు ఉండబోవని స్పష్టం చేశారు. అయితే, ప్రతి సంవత్సరం భారత్ నుంచి అమెరికాకు 10 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి జరుగుతాయి. ఫార్మాతో భారీ ట్రక్కులు, కిచెన్ క్యాబినెట్, బాత్రూమ్ వానిటీలతో పాటు పలు వస్తువులపై 50శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే.

## గిన్నిస్ రికార్డు సాధించిన తెలంగాణ బతుకమ్మ

(మొదటి తరువాయి)

మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు హాజరయ్యారు. భారీ బతుకమ్మ చుట్టూ మహిళలు లయబద్ధంగా ఆడారు. మంత్రి సీతక్క బతుకమ్మపాట పాడి అలరించారు.

## స్థానికంలో కాషాయ జెండా ఎగురవేస్తాం

(మొదటి తరువాయి)

కలిగిందని విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వం మీద ప్రజలు విసిగిపోయారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురువేస్తామని ధీమా వ్యక్తం చేశారు రాంచందర్ రావు తమ గెలుపునకు స్థానిక సంస్థల ఎన్నికలే నిదర్శనం కాబోతున్నాయని ఉద్ఘాటించారు. తమకు ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఎనిమిది మంది ఎంపీలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారని గుర్తుచేశారు. తాను స్వయంగా ఇప్పటివరకు 23 జిల్లాల్లో యాత్రలు చేశానని తెలిపారు. ఇంకో నాలుగు జిల్లాల్లో యాత్ర చేయాల్సి ఉందని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను తామే గెలువబోతున్నామని రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.

## పాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పీవోకేలో నిరసనలు..

(మొదటి తరువాయి)

ఈ మేరకు పీవోకేలో మౌలిక సంస్కరణలు తీసుకురావాలని కోరుతూ ఏఏసీ పలు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచింది. తమ ఆందోళనలు ఏ సంస్థకూ వ్యతిరేకం కాదని ఏఏసీ కీలక నాయకుడు షౌకత్ నవాజ్ మీర్ అన్నారు. 70 ఏళ్లకుపైగా పీవోకేలోని ప్రజలకు ప్రాథమిక హక్కులు కూడా కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు హక్కులను అందించడం ప్రభుత్వం బాధ్యత అని అన్నారు.పాక్ ప్రభుత్వం దశాబ్దాలుగా తమను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. 'మా హక్కులు మాకు కల్పిస్తారా.. ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కొంటారా..?' అంటూ హెచ్చరించారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోకపోతే నిరసనలను మరింత తీవ్రం చేస్తామని హెచ్చరించింది. ఈ నిరసనలతో పాక్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పీవోకేలో పెద్ద సంఖ్యలో పోలీసులను మోహరించింది. ఆందోళనల నేపథ్యంలో పీవీకే ఆదివారం అర్ధరాత్రి నుంచి ఇంటర్నెట్ సేవలను కూడా నిలిపివేశారు. చెక్ పోస్టులు, ప్రధాన ప్రాంతాల్లో పోలీసులు భారీ సంఖ్యలో మోహరించారు.

## నగరంలో పేదలకు రూ.5కే అల్పాహారం

(మొదటి తరువాయి)

తగ్గుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అల్పాహారం కోసం 'హరే రామ, హరే కృష్ణ' సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. సాధారణంగా రూ. 19 ఖర్చయ్యే టిఫిన్‌ను కేవలం రూ. 5కే, అలాగే రూ. 30 ఖర్చయ్యే భోజనాన్ని రూ. 5కే అందిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మొదటగా ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా.. గత 10 సంవత్సరాలుగా లేని రేషన్ కార్డులు తమ ప్రభుత్వం అందించిందని, అలాగే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు. అంతేకాకుండా మహిళా సాధికారత కోసం రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు సోలార్ ఎ÷-లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల యజమానులుగా చేసే ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. మహిళా సంఘాల్లో సభ్యుల సంఖ్యను 16 నుంచి 65 వరకు మార్చి, సున్నా వడ్డీకే రుణాలు ఇస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా.. హైదరాబాద్‌లో పనిచేసే వారికి అక్కడే ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని.. కొల్లూరులో ఇళ్లు నిర్మించి ఇవ్వడం వల్ల ఉపయోగం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ.. ఇందిరా క్యాంటీన్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

# మోగిన స్థానిక ఎన్నికల నగారా

(మొదటి తరువాయి)

తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని వివరించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని అన్నారు. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎస్ఈసీ తెలిపారు. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాణికుముదిని వివరించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది ఎన్నికల కమిషన్. ఇందుకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలతో చర్చలు జరిపామన్నారు ఎన్నికల అధికారులు. ఇక ఎన్నికల్లో భాగంగా 565 మండలాల్లో ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు మొత్తం మూడు దశల్లో జరగనున్నాయి. ఇందులో భాగంగా అక్టోబర్ 23న ఎంపీటీసీ, జడ్పీటీసీమొదటి విడత ఎన్నికలు జగనున్నాయి. ఇక అక్టోబర్ 27న ఎంపీటీసీ, జడ్పీటీసీ రెండో దశ ఎన్నికలు జరగనుండగా.. అక్టోబర్ 31న మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 4న రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జగనున్నాయి. ఇక చివరగా నవంబర్ 8న మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలు ముగిసిన తర్వాత నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ జరగనుంది. మొత్తంగా రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. దీనితో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. అయితే రాష్ట్రమంతటా ఎన్నికల సందడి మొదలవగా కొన్ని గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించబోవడం లేదని ఎస్ఈసీ ప్రకటించింది. కరీంనగర్, ములుగు జిల్లాల్లో 14 ఎంపీటీసీ, 27 గ్రామ పంచాయతీలకు 246 గ్రామ వార్డులు ఎన్నికలకు దూరంగా ఉండనున్నాయని స్పష్టం చేశారు. కోర్టు కేసుల కారణంగా ఇక్కడ ఎన్నికల నిర్వహణ సాధ్యం కావడం లేదని, హైకోర్టు ఆదేశాల మేరకు ఈ స్థానాల్లో ఎన్నికలు జరగబోవని తెలిపారు. ములుగు జిల్లాలోని 25 గ్రామ పంచాయతీలు, కరీంనగర్ జిల్లాలోని 2 పంచాయతీలకు ఎన్నికలు లేవని స్పష్టం చేశారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- తొలివిడత
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11
పరిశీలన: అక్టోబర్ 12
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 15
ఎన్నికల తేదీ- అక్టోబర్ 23
ఓట్ల లెక్కింపు- నవంబర్ 11

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- రెండో విడత
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 13
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 15
పరిశీలన: అక్టోబర్ 16
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 19
ఎన్నికల తేదీ- అక్టోబర్ 27
ఓట్ల లెక్కింపు- నవంబర్ 11

గ్రామ పంచాయతీ ఎన్నికలు- తొలి విడత
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 17
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 19
పరిశీలన: అక్టోబర్ 20
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 23
ఎన్నికల తేదీ, ఫలితాలు- అక్టోబర్ 31

గ్రామ పంచాయతీ ఎన్నికలు-రెండో విడత
నామినేషన్ల స్వీకరణ- అక్టోబర్ 21
చివరి తేదీ: అక్టోబర్ 23
పరిశీలన: అక్టోబర్ 24
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 27
ఎన్నికల తేదీ, ఫలితాలు- నవంబర్ 4

గ్రామ పంచాయతీ ఎన్నికలు-మూడో విడత
నామినేషన్ల స్వీకరణ- అక్టోబర్ 25
చివరి తేదీ: అక్టోబర్ 27
పరిశీలన: అక్టోబర్ 28
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 31
ఎన్నికల తేదీ, ఫలితాలు- నవంబర్ 8

# గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

(మొదటి తరువాయి)

మనసులకు బాగా తెలుసు అని ఆయన అన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఇందిరమ్మ ప్రభుత్వం బీసీల దశాబ్దాల కోరికను నెరవేర్చిందని ఆయన అన్నారు. ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి సర్వే నిర్వహించి బీసీలకు 42? రిజర్వేషన్ కల్పించామన్నారు. ప్రజల కోసం నిలబడిన కాంగ్రెస్ పార్టీని కనిపించకుండా చేయాలని బీఆర్ఎస్ నాయకులు మాపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, కుట్రపూరితంగా కోర్టులకు పంపిస్తున్నారని అన్నారు. అలాగే ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి హామీలు ఇచ్చి బీఆర్ఎస్ పెద్దలు అమలు చేయలేదు అన్నారు. లక్ష రూపాయల రైతు రుణమాఫీని 10 సంవత్సరాల్లో కూడా పూర్తిగా చేయలేకపోయారని డిప్యూటీ సీఎం విమర్శించారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కుంగిపోయిందన్నారు. అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిందన్నారు. యువతకు




గ్రూప్ 1, గ్రూప్ 2 తో పాటు ఇప్పటికే 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా, 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్తు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్న ధాన్యం సాగు చేసే రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్, 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం ఇందుకుగాను 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో 1.05 కోట్ల కుటుంబాలు ఉండగా 96 లక్షల కుటుంబాలకు మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం, బహిరంగ మార్కెట్లో 56 రూపాయలు కిలో ధర పలుకుతున్న సన్నబియ్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం, స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రతి ఏటా 20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసి ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తున్నాం అన్నారు.

# లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు షాక్..

(మొదటి తరువాయి)

సమర్థవంతమైన అవకాశం ఉంటుంది. క్రిమినల్ కోడ్ కింద కెనడాలో ప్రస్తుతం మొత్తం 88 ఉగ్రవాద సంస్థలు జాబితా అయ్యాయి.క్రిమినల్ కోడ్ ప్రకారం.. కెనడాలోని బిష్ణోయ్ ముఠాల ఆస్తులు, వాహనాలు, డబ్బును స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. లేదంటే స్తంభింపజేసే ఛాన్స్ ఉంది. ఈ ముఠాలపై చర్యలు తీసుకోవడానికి చట్టబద్ధ సంస్థలకు అధికారం లభిస్తుంది. కెనడా. విదేశాల్లో ఎవరైనా ఉగ్రవాద సంస్థ ఆస్తులతో సంబంధం కలిగి ఉండడం చట్టవిరుద్ధం. కెనడాలోకి ప్రవేశం కల్పించేందుకు.. లేదంటే తిరస్కరించేందుకు ఇమ్మిగ్రేషన్, సరిహద్దు అధికారులు



కూడా ఈ జాబితాను ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. కెనడియన్ ప్రభుత్వం ప్రకారం.. బిష్ణోయ్ గ్యాంగ్ చాలా ప్రాంతాల్లో చురుగ్గా ఉంది. హత్య, కాల్పులకు గ్యాంగ్ పాల్పడుతున్నది. దోపిడీ, బెదిరింపులతో భయానక పరిస్థితులు సృష్టిస్తున్నట్లుగా ప్రభుత్వం పేర్కొంది. ప్రముఖులు, వ్యాపారులతో పాటు పలువురిని లక్ష్యంగా చేసుకొని ఆయా సమాజాల్లో అభద్రతా వాతావరణాన్ని సృష్టిస్తున్నట్లు ఆరోపించింది. బిష్ణోయ్ ముఠాను ఉగ్రవాద జాబితాలో చేర్చడం వల్ల కెనడియన్ భద్రత, నిఘా, ఆయా విభాగాలు నేరాలను ఎదుర్కొనేందుకు అవకాశంతో పాటు భద్రతంగా ఉంటారని తెలిపింది.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు

(మొదటి తరువాయి)

రాష్ట్రంలో ఉన్న వాతావరణం చూస్తే.. గల్లీ ఎన్నికైనా, ఢిల్లీ ఎన్నికైనా బీఆర్ఎస్‌కు అనుకూలమే అన్న పరిస్థితి కనిపిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ప్రజలకు తామిచ్చిన ఎన్నికల హామీలను మర్చిపోయారని కాంగ్రెస్ పార్టీ ఆడుకుంటుందని మండిపడ్డారు. ఆరు 'గ్యారెంటీల' పేరుతో కాంగ్రెస్ చేసిన గారడీని ప్రజలు ఇంకా మర్చిపోలేదని స్పష్టంచేశారు. సమాజంలోని రైతులు, మహిళలు, ఆటో డ్రైవర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, విద్యార్థులు, వివిధ సామాజిక వర్గాల వారు అందరికీ హామీలు ఇచ్చి, కాంగ్రెస్ ఘోరంగా మోసం చేసింది' అని కేటీఆర్ ఆరోపించారు. 'కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్యారెంటీ కార్డులతో చేసిన గారడీలను గుర్తుచేసేందుకు మేం 'బాకీ కార్డులను' తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికి తీసుకుపోతే, అదే కాంగ్రెస్ పాలిట బ్రహ్మాస్త్రం అవుతుందన్నారు. హైదరాబాద్ నగరంలో ఒక్కటంటే ఒక్క ఫ్లైఓవర్ కూడా కట్టలేదని పేర్కొన్నారు. గత 22 నెలలుగా హైదరాబాద్ నగరంలో ఉన్న రోడ్లను కూడా ప్రభుత్వం నిర్వహించలేకపోతున్నది' అని మండిపడ్డారు. హైదరాబాద్ నగరానికి మన హయాంలో చేసిన అభివృద్ధిని చూసి, మరోసారి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మనకు ఓటువేసి గెలిపిస్తారన్న నమ్మకం ఉన్నది. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ సునామీలా విస్తరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన అభయహస్తం భస్మాసుర హస్తమని తేలిపోయిందని తెలిపారు. ఆ మేరకు ప్రజల నుంచి స్పందన వస్తుంది. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌ను తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాలన్న స్పష్టమైన ఆలోచన ప్రజల్లో కనిపిస్తున్నది. ఇది రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ప్రజల్లో ఉన్నది. కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టి, తిరిగి ప్రజల సంక్షేమ, అభివృద్ధి పాలన కోసం కేసీఆర్ సారథ్యంలో ప్రభుత్వం రావాలన్న ఆకాంక్ష బలంగా ఉన్నదని స్పష్టమవుతోంది' అని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఎరువుల కోసం లైన్లలో నిలబడి కొట్లాడే పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులు గ్రామాల్లో ఆగ్రహావేశాలతో ఉన్నారు. మహిళలకు ఇస్తామని చెప్పిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ చేసిన మోసంపై ఆగ్రహం వ్యక్తమవుతుందని వివరించారు. నాలుగు వేల రూపాయల పెన్షన్ ఇస్తామని చెప్పి వృద్ధులను మోసం చేసిందన్నారు. యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యార్థులు, విద్యార్థినులకు స్కూటీలు అని చెప్పి మాటతప్పారా లేదా అని ప్రశ్నించారు?. తెలంగాణలో పరిస్థితులు ఇంత దారుణంగా ఉంటే.. రేవంత్‌రెడ్డి మాత్రం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయించిన నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నడు' అని విమర్శించారు.

## సంపాదకీయం

# కన్నీటి కరూర్




దేశంలో రాజకీయ సభలు కేవలం బలప్రదర్శన వేదికలుగా మారాయనడానికి నిన్నటి తమిళనాడు ఘటన ఓ తాజా ఉదాహరణ. కరూర్‌లో విజయ్ ప్రచారసభ ఏకంగా 41మందిని పొట్టనపెట్టుకుంది. వందలాది కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. మహిళలు, ముక్కుపచ్చలారని చిన్నారులు సైతం ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోవడం కలచివేస్తోంది. అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న తమ బిడ్డలు విగత జీవులుగా మారడాన్ని ఆ తల్లిదండ్రులు ఏమాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు. బిడ్డల్ని చేతుల్లోకి తీసుకుని ఆస్పత్రిలోకి బోరున ఏడ్చుకుంటూ వెళ్తున్న దృశ్యాలు గుండెల్ని పిండేస్తున్నాయి. ప్రాణాలు కోల్పోయిన కన్నబిడ్డల్ని చివరిసారిగా ముద్దు పెట్టుకుంటున్న సన్నివేశాలు ఆస్పత్రి వర్గాల్ని సైతం కన్నీరు పెట్టిస్తున్నాయి. వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం ఇప్పటినుంచే ప్రచారం ప్రారంభించిన టీవీకే పార్టీ అధినేత, నటుడు విజయ్ గత మూడు వారాలుగా ప్రతి శని, ఆదివారాల్లో 'ర్యాలీ'లు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఈ శనివారం నామక్కల్, కరూర్‌లో సభలు ఏర్పాటు చేశారు. ఆ రెండు సభలకు ఆయన దాదాపు నాలుగు గంటలు ఆలస్యంగా రావడం ఒక కారణమైతే తమ అభిమాన (కథా) నాయకుడిని చూసేందుకు యువకులతో పాటు పిల్లలు, మహిళలూ భారీగా తరలి రావడంతో కరూర్ వీధులు కిక్కిరిసిపోయాయి. ఎండ మండిపోతున్నా లెక్క చేయకుండా గంటలకొద్దీ వేచిచూశారు. విజయ్ ప్రసంగం ప్రారంభించగానే%ొ% మహిళలు, పిల్లలు ఆయన హీరోను దగ్గరగా చూడాలని కోరుకునే.. అభిమానులు ఒక్కసారిగా దూసుకొచ్చారు. దీంతో తొక్కిసలాట మొదలైంది. తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో అప్పటికే నీరసించిన జనంలో కొందరు స్పృహతప్పి పడిపోయారు దీన్ని గమనించిన విజయ్ అక్కడి నుంచి బస్సులో బయలుదేరగానే పరిస్థితి పూర్తిగా అదుపు తప్పింది. ఉదయం నుంచి ఎండలో ఉండి మాడిపోయిన జనం ఒక్కసారిగా అక్కడి నుంచి కదిలారు. విజయ్‌ని స్పష్టంగా చూడాలని గోడలు, చెట్లు, విద్యుత్ స్తంభాలు ఎక్కినవాళ్లు కిందికి దూకారు. ఒక్కసారిగా విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో చీకట్లు అలుముకున్నాయి. అసలే ఇరుకు రోడ్డు ఆపై చీకటి అటు జన ప్రవాహం, ఇటు ఒకరిమీద ఒకరు పడటంతో పెను విషాదమే చోటుచేసుకుంది. వాస్తవానికి రాజకీయ పార్టీలు బలం కంటే వాపును ప్రదర్శించడానికే ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నాయి. అందుకు ఆయా పార్టీలు బిర్యానీ పొట్లాలు, మద్యం సీసాలు, డబ్బులు ఎరవేసి భారీగా జన సమీకరణ చేస్తున్నాయి. దాంతో ఎక్కడికక్కడ రోడ్లు కిక్కిరిసిపోతున్నాయి. సభలూ ర్యాలీలకు జనాన్ని తరలించడానికి ప్రజారవాణా వ్యవస్థను స్తంభింపజేసే రాజకీయ పక్షాల పెడపోకడలు దేశం మొత్తం విస్తరించాయి. రాజకీయ పార్టీల నిర్వాకాలకు తగినట్టే ప్రజలు సైతం ఇష్టమైన నేతలను చూడాలన్న ఆరాటంలో విద్యుత్ స్తంభాలు, కటౌట్లు, లౌడ్‌స్పీకర్లు ఎక్కుతూ ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్న ఘటనలు కోకొల్లలు. ఇసుకేస్తే రాలనంతగా జనం గుమికూడే చోట్లకు మహిళలూ పిల్లలను తీసుకెళ్లడం సురక్షితం కాదనే స్పృహ కొరవడుతోంది. మొత్తంగా ఈ దుర్ఘటన జనసమూహ నియంత్రణ సరిగా లేకపోవడం, పోలీసు నిఘా వైఫల్యం వల్ల కలిగిన ఘోరమైన పరిణామాలను స్పష్టంగా బహిర్గతం చేస్తున్నది. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన కుంభమేళా, బెంగళూరులో ఆర్‌సిబి ఐపిఎల్-విజయోత్సవ వేడుకలు, ఢిల్లీ రైల్వేస్టేషన్, తిరుపతి క్యూలైన్‌లో, బోలే బాబా పాదదూళి ఘటన, ఇలా దేశవ్యాప్తంగా అనేక మతపరమైన, రాజకీయ కార్యక్రమాల సమయంలో జరిగిన తొక్కిసలాటల పునరావృతం ఇది. మరికొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న తరుణంలో ఈ తరహా తొక్కిసలాట జరగడం, పదుల సంఖ్యలో ప్రాణాలు పోవడం..రాజకీయ పార్టీల్ని ఉలిక్కిపడేలా చేస్తోంది. తమ భవిష్యత్తు ప్రణాళిక ఎలా చేసుకోవాలా? అన్న సందిగ్ధంలో పడేసిందీ ఘటన. ఇంత పెద్ద సంఖ్యలో బలితీసుకున్న తొలి రాజకీయ సభ తొక్కిసలాటగా కరూర్ సభ పెను విషాదం మిగిల్చింది. వ్యక్తులపై, సంస్థలపై అభిమానం, ప్రేమానురాగాలు ఉండొచ్చు. కానీ అవి ఎప్పుడూ శృతిమించరాదు. కొన్ని సందర్భాల్లో కొందరు సినిమా నటీనటులు, రాజకీయనేతలు, క్రీడాకారుల అభిమానులు వ్యవహరిస్తున్న తీరు అభ్యంతరమే కాదు ఆందోళన కలిగిస్తున్నది. అభిమానం హద్దుల్లో ఉంటే అందరికీ శ్రేయస్కరం. కానీ హద్దులు దాటి వ్యవహరిస్తే జరిగే పరిణామాలు విషాదభరితంగా మారి%ొ% ఇలాంటి దారుణాలు చోటు చేసుకుంటాయి. అమాయకులు బలైపోతుంటారు. కుటుంబాలు విచ్ఛిన్నమైపోతాయి. డ్రోన్ విజువల్స్‌తో జనాన్ని చూస్తే పూనకం వచ్చి ఊగిపోయే రాజకీయ నాయకులు పెరిగిపోతున్నారు. దీంతో పలు పార్టీలు భారీ బహిరంగ సభలూ, రోడ్డు షోల నిర్వహణకు మొగ్గుచూపుతున్నాయి. కానీ ప్రజల భద్రతను గాలికొదిలేస్తున్నాయి.కనీస రక్షణా ఏర్పాట్లు చేయకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి! ఈ పరిస్థితి మారాలి.

# బతుకమ్మకు రెండు గిన్నిస్ రికార్డులు




**63.11 అడుగుల ఎత్తులో 7వేల టన్నుల పూలతో ఏర్పాటు**
**ఒకే సారి 1,354 మంది మహిళలు లయబద్ధంగా ఆడిపాడిన వైనం**
**సరూర్‌నగర్ స్టేడియంలో ఘనంగా వేడుకలు**
**పాల్గొన్న మంత్రులు జూపల్లి, సీతక్క, మిస్ వరల్డ్ ఓపెల్ సుచాత**

**హైదరాబాద్ - ప్రజా స్వేచ్ఛ**
తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియం అందుకు వేదికగా నిలిచింది. సోమవారం నిర్వహించిన అతిపెద్ద బతుకమ్మ వేడుకలో రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు నమోదయ్యాయి. అతిపెద్ద జానపద నృత్యంగా, అతిపెద్ద బతుకమ్మగా రికార్డు సృష్టించింది. 11 ఫీట్ల వెడల్పు, 63.11 ఫీట్ల ఎత్తు, 7 వేల టన్నుల పూల అలంకరణతో ఏర్పాటు చేసిన భారీ బతుకమ్మకు మొదటి గిన్నిస్ వరల్డ్ రికార్డు దక్కింది. అలాగే ఒకేసారి 1,354 మంది మహిళలు లయబద్ధంగా బతుకమ్మ పాటలు పాడుతూ ఆడినందుకు రెండో గిన్నిస్ బుక్ రికార్డు దక్కింది. బతుకమ్మ ఖ్యాతిని ప్రపంచానికి చాటాం : జూపల్లి, సీతక్క బతుకమ్మ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పామని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బతుకమ్మ గిన్నిస్ బుక్ రికార్డ్ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఆడబిడ్డలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. గల్లీ నుంచి గ్లోబల్ వరకు ఏదైనా సాధిస్తామని తెలంగాణ మహిళలు చాటారని మంత్రి సీతక్క అన్నారు. మహిళలు ఏ రంగంలోనైనా ముందడుగు వేస్తారని ఆకాశాన్ని సైతం చీల్చుకొని అన్ని రంగాల్లో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మిస్ వరల్డ్ ఒపెల్ సుచాత మాట్లాడుతూ ప్రపంచంలోనే అరుదైన ఈ పూల పండుగ మహిళల సాధికారతకు తోడ్పడనుందని పేర్కొన్నారు. ఈ వేడుక గిన్నిస్ బుక్‌లో నమోదు కావడం పట్ల ఆమె తెలంగాణ మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా గాయని విమలక్క మాట్లాడుతూ సమ్మక్కసారక్క, వీరనారి ఐలమ్మ మాదిరిగా ప్రతి ఒక్కరూ అద్భుతంగా ప్రదర్శన నిర్వహించారని కొనియాడారు. చప్పట్లు వేసిన చేతులే పిడికిలై ముందుకు సాగి రేపటి భవిష్యత్‌కు మార్గదర్శకం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం గిన్నిస్ బుక్ రికార్డు సభ్యులు వరల్డ్ రికార్డు ఆఫ్ గిన్నిస్ బతుకమ్మ సర్టిఫికేట్ ను మంత్రులకు అందజేశారు. ప్రముఖ గాయని గీతామాధురి బతుకమ్మ గీతాలను ఆలపించి మహిళలను ఉత్తేజ పరిచారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, కాంటినెంటల్ మిస్ వరల్డ్ ప్రతినిధి బృందం, పెత్త సంఖ్యలో డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్
నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## కేంద్రంతో చర్చలను బహిష్కరించిన లేహ్ అపెక్స్ బాడీ


**లేహ్ - ప్రజా స్వేచ్ఛ**



కేంద్రంతో చర్చలను బహిష్కరిస్తున్నట్లు లేహ్ అపెక్స్ బాడీ (ఎల్ఏబీ) సోమవారం ప్రకటించింది. ఆరో షెడ్యూల్ కింద లడఖ్‌కు రాష్ట్ర హోదా, రాజ్యాంగ పరిరక్షణ కోసం సెప్టెంబర్ 24న జరిగిన ఆందోళనలో భద్రతా దళాల కాల్పుల్లో నలుగురు మరణించగా, సుమారు వంద మంది గాయపడ్డారు. ఈ కాల్పుల సంఘటనపై నిష్పాక్షిక న్యాయ విచారణ జరుపాలని ఎల్ఏబీ డిమాండ్ చేసింది. లడఖ్ నిరసనకారులను 'జాతి వ్యతిరేకులు'గా, 'పాకిస్థాన్ చేతుల్లో కీలుబొమ్మలు'గా పేర్కొన్న కేంద్రం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది.కాగా, లేహ్ అపెక్స్ బాడీ (ఎల్ఏబీ), కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ (కేడీఏ) కలిసి లడఖ్ రాష్ట్ర హోదా, రాజ్యాంగ పరిరక్షణ ఆందోళనకు నేతృత్వం వహిస్తున్నాయి. సెప్టెంబర్ 24న లేహ్‌లో జరిగిన ఆందోళనపై ఎల్ఏబీ, కేడీఏ సభ్యులతో సహా కేంద్రం, లడఖ్ ప్రతినిధుల మధ్య తదుపరి చర్చలు అక్టోబర్ 6న జరుగాల్సి ఉన్నది.మరోవైపు లధఖ్ నిరసనలపై కేంద్ర పాలిత ప్రభుత్వం తప్పుగా వ్యవరించినట్లు ఎల్ఏబీ, కేడీఏ ఆరోపించాయి. లడఖ్ రాష్ట్ర హోదా ప్రచారకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను కఠినమైన జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఏ) కింద అరెస్టు చేయడంపై మండిపడ్డాయి. ఆయనతోపాటు అరెస్ట్ చేసిన ఇతరులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశాయి.

## నేపాల్ మాజీ ప్రధాని కె.పి.శర్మ ఓలిపై ప్రయాణ ఆంక్షలు

**ఖాట్మాండు- ప్రజా స్వేచ్ఛ**



మాజీ ప్రధాని కె.పి.శర్మ ఓలిపై నేపాల్ ప్రభుత్వం ప్రయాణ ఆంక్షలు విధించింది. ఓలితో పాటు మాజీ హోంమంత్రి రమేష్ లేఖక్, జాతీయ భద్రతా సంస్థ మాజీ హెడ్ హుతారాజ్ థాపా మరియు మరో ఇద్దరు సీనియర్ అధికారులపై కూడా ప్రయాణ నిషేధం విధించినట్లు అంతర్గత మంత్రి సోమవారం తెలిపారు. హింసాత్మక ఘటనలపై తాత్కాలిక ప్రధాని సుశీల్ కర్కి నియమించిన విచారణ కమిషన్ ఆదివారం ఈ పరిమితులను సిఫారసు చేసింది. అయితే నిషేధం ఇప్పటికే అమలులో ఉందని సోమవారం హోంమంత్రి ఓప్రకాష్ ఆర్యల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఐదుగురు వ్యక్తులు నేపాల్ వీడాలంటే వారు అనుమతి తీసుకోవాలని, ఏ సమయంలోనైనా విచారణకు హాజరుకావాల్సిందేనని కమిషన్ సభ్యుడు బిగ్యన్ రాజ్ శర్మ తెలిపారు. ఆటోమొబైల్, హోటల్ మరియు రిటైల్ ఇండస్ట్రీస్ సహా ప్రైవేట్ రంగానికి 600 మిలియన్ డాలర్ల నష్టం ఏర్పడినట్లు నేపాల్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్ఎన్‌సిసిఐ) తెలిపింది.సోషల్‌మీడియా ఖాతాలపై విధించిన నిషేధం, ఆర్థిక సంక్షోభం, అవినీతికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 8న జెన్‌జెడ్ దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టిన సంగతి తెలిసిందే.

## వియత్నాంలో విరుచుకుపడ్డ తుఫాను

**హనోయ్ - ప్రజా స్వేచ్ఛ**

వియత్నాంలో బువాలోయ్ తుఫాను విరుచుకుపడింది. సోమవారం ఉదయం తుఫాను ఊహించిన దానికంటే ముందుగానే తీరాన్ని తాకడంతో వియత్నాం అప్రమత్తం అయింది. దీంతో హై అలర్ట్ ప్రకటించారు. మధ్య, ఉత్తర వియత్నాం నుండి వేలాది మందిని తరలించారు. అన్ని విమానాశ్రయాలు మూసివేయబడ్డాయి. తుఫాను ఉత్తర తీరప్రాంత ప్రావిన్స్ హా టిన్హ్‌లో తీరాన్ని తాకింది. బలహీనపడే ముందు, గాలులు వాయువ్య దిశలో హా టిన్హ్ మరియు పొరుగున ఉన్న న్ఘే యాన్ ప్రావిన్స్ ,



మరింత లోతట్టు ప్రాంతాలకు కదులుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు తెలిపారు. శుక్రవారం నుండి బువాలోయ్ తుఫాను కారణంగా మధ్య ఫిలిప్పీన్స్‌లో 20 మంది మరణించినట్లు నివేదించబడింది. వారిలో ఎక్కువ మంది మునిగిపోయారు. చెట్లు కూలిపోయాయి, అనేక చోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేయబడింది. సుమారు 23,000 కుటుంబాలను 1,400 కంటే ఎక్కువ అత్యవసర ఆశ్రయాలకు తరలించారు. బువాలోయ్ తుఫాను కారణంగా వియత్నాంలో గంటకు 133 కిలోమీటర్ల (83 మైళ్ళు) వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఒక మీటర్ (3.2 అడుగులు) కంటే ఎక్కువ వర్షపాతం నమోదు కానుందని, దీని వలన వరదలు, కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్నట్లు తెలిపారు. దీంతో అత్యవసర చర్యలు తీసుకున్నారు.

## దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న నందారం నరసింహ గౌడ్..



**ప్రజా స్వేచ్ఛ పటాన్ చేరు ప్రతినిధి**

అమీన్పూర్ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని.. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటుచేసిన అమ్మవారి మండపాలను దర్శించుకుని.. అన్న ప్రసాద కార్యక్రమాలను ప్రారంభించిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో. ఉత్సవాలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు అనిరుద్ రెడ్డి, జగదీష్, యూసఫ్, సీనియర్ నాయకులు ఇంద్రేశం జ్ఞానేశ్వర్, మాకం మల్లేష్, మహేష్, మరియు గ్రామస్తులు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

## ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆలేరులో వాయనాల పంపిణి







**ప్రజా స్వేచ్ఛ ఆలేరు ప్రతినిధి**

ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని ఆలేరు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్,సర్కిల్ ఇన్స్పెక్టర్ యాలాద్రి లు అన్నారు.సోమవారం ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆలేరు లోని స్థానిక పెద్ద వాగు వద్ద మహిళలకు వాయనాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణాలో మహిళలు భక్తి శ్రద్దలతో పూజించే,పెద్ద పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. బంతి,చేమంతి,గునుగు, తంగేడు తదితర పూలతో బతుకమ్మను చేసి,మహిళలు ఆనందంగా జరుపుకునే పండుగతెలంగాణకు బతుకమ్మ పండుగ బ్రాండ్ అంబాస్సిడర్ అన్నారు మనస్సును,నీళ్లను శుభ్రం చేసే ఆనందాల పండుగ.ఈ పండుగ సందర్భంగా సంస్థ ఆధ్వర్యంలో వాయనాలు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. గత పాతిక సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో బండిరాజుల శంకర్, సంస్థ ఫౌండర్,ఆలేరు మాజీసర్పంచ్ ఆకవరం మోహన్ రావ్, డైరెక్టర్ మహమ్మద్ కుర్షీద్ పాషా,మాజీ సర్పంచ్ సందుల సురేష్,మాజీ కౌన్సిలర్ గుత్తా శమంతా రెడ్డి,జూలుకుంట్ల రాంగోపాల్ రెడ్డి,మహమ్మద్ బాబు,చెక్క పరశు రాములు,కోరుకోప్పుల మల్లేశం,దూడం మధు,జానకి, మున్నీ బేగం,కుర్షీదా, ఫహీజా,సత్పాల్,బజ్జురి రవి, అనితా బాయి,చింతకింది వెంకటేష్ తదితరులున్నారు.

## ఆర్టీసీ బస్టాండ్లకు, డిపోలకు మహర్దశ

తూడి మేఘరెడ్డి ఎమ్మెల్యే వనపర్తి



**ప్రజా స్వేచ్ఛ వనపర్తి జిల్లా ప్రతినిధి.**

రాష్ట్రవ్యాప్తంగా బస్టాండ్లు,బస్ డిపోల పునరుద్ధరణ ఆధునీకరణ, బలోపేతానికి రూ. 108 కోట్లు మంజూరు చేసిన తెలంగాణ సర్కార్.

త్వరలోనే వనపర్తి డిపో, బస్టాండ్ తోపాటు పెబ్బేర్ బస్టాండ్ పునరుద్ధరణ పనులు ప్రారంభం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలియజేసిన, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్లు,బస్ డిపోల పునరుద్ధరణ, ఆధునీకరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం108 కోట్ల రూ,, మంజూరు చేసినట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఇందులో భాగంగా వనపర్తి బస్టాండు బస్ డిపో తో పాటు పెబ్బేరు బస్టాండ్ ఆధునీకరణ పునరుద్ధరణ.పేవ్ మెంట్స్ సిసి ఆవరణల ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.త్వరలోనే ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభమవుతాయని ఆయన అన్నారు.

# భూతాపం, పునరుత్పాదక శక్తిపై సదస్సు

**-ఏఐసీటీఈ వానీ పథకంలో భాగంగా నిర్వహిస్తున్న గీతం**

**-మూడు రోజుల ద్విభాషా జాతీయ సదస్సు**

**పటాన్ చేరు ప్రతినిధి – ప్రజా స్వేచ్ఛ**

భూతాపం, పునరుత్పాదక శక్తిపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో మూడు రోజుల ద్విభాషా జాతీయ సదస్సును అక్టోబరు 29–31 వరకు నిర్వహించనున్నారు. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ)లోని భారతీయ భాషాభివృద్ధి, పోషణకు మద్దతు (వీఏఏఎస్ఐ లేదా వానీ) పథకం సౌజన్యంతో 'ఫ్రాంటియర్ టెక్నాలజీల పరివర్తన ప్రభావం: పునరుత్పాదక శక్తి, శక్తి సమీకరణ, భూతాపం' అనే అంశంపై దీనిని ఏర్పాటు చేయనున్నారు. గీతంలోని సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాలు దీనిని సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి



జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ–2020) దార్శనికతకు అనుగుణంగా, ఈ సమావేశంలో కృత్రిమ మేధస్సు, ఐవోటీ, బిగ్ డేటా అనలిటిక్స్ వంటి ఫ్రాంటియర్ సాంకేతికతలపై తెలుగులో చర్చలు జరుగుతాయి సౌర, పవన, అలలు, బయోమాస్, నీరు, భూతాపం వంటి పునరుత్పాదక ఇంధన వనరులలో పురోగతిని ప్రధానం ప్రస్తావించడంతో పాటు ప్రపంచ ఇంధన రంగంలో పునరుత్పాదక ఇంధన పాత్రను పరిశీలించడం, వాతావరణ మార్పుపై ఫ్రాంటియర్ సాంకేతికతల ప్రభావాన్ని విశ్లేషించడం లక్ష్యంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నారు

ఔత్సాహికులు తమ పరిశోధనా పత్రాలను ఈనెల 30వ తేదీలోగా సమర్పించాలని, వాటిని ఆమోదించనదీ, లేనిదీ అక్టోబరు 15వ తేదీలోగా తెలియజేస్తారు

ఏఐసీటీఈ ఆమోదం పొందిన విద్యా సంస్థల అధ్యాపకులు, పరిశోధకులు, ఎంటెక్ విద్యార్థులు, పరిశోధనా సభ్యులు (research fellows), పరిశ్రమ నిపుణులు ఈ సదస్సులో పాల్గొనవచ్చు. ఆసక్తి ఉన్నవారు తమ పేర్లను గడువులోగా https://atalacademy.aicte.gov.in/ లింకు ద్వారా ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలి. ఆయా ప్రతినిధుల అభ్యర్థన మేరకు, సదస్సు జరిగే మూడు రోజుల పాటూ గీతంలో వసతి సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తారు మరిన్ని వివరాల కోసం సదస్సు సమన్వయకర్త డాక్టర్ పి. హేమరాజు 89788 22590 dpollayi@gitam.edu లేదా సహ–సమన్వయకర్త డాక్టర్ మల్లేశ్వరి కరణం 99480 63549 mkaranam2@gitam.edu లను సంప్రదించాలని సూచించారు.

# దుర్గామాత పూజ కార్యక్రమానికి రూ.20.000 విరాళం

**దాత సూర్య రవి(టైలర్) మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దమందడి**

**పెద్దమందడి/– ప్రజా స్వేచ్ఛ**

వనపర్తి జిల్లా, పెద్దమందడి మండల కేంద్రంలో, శ్రీ భూనీల సమేత శ్రీ చెన్నకేశవాలయంలో, ఈరోజు అమ్మవారు శ్రీ సరస్వతీ మాతగా దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో మాలాధారణలో ఉన్న మాతలు నిర్వాహకులుగా ఉంటూ, కండువా ధారణ మాత్రలు స్వాములు అందరూ స్వామి వారి పూజలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముందుండి పూజ నిర్వాహణలో సూర్యవంశం రవి (టైలర్),వారి సతీమణి గంగమ్మ, వారి అన్నలు వదినలు మరియు, తమ్ముళ్లు వారి కుటుంబ సమేతంగా పూజ నిర్వాహన అభిషేక కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. ఈ నవరాత్రుల కార్యక్రమానికి దుర్గామాత పూజా మరియు,ఖర్చులకు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్య



రవి రూ.20.000/–,భవాని మాతలు అశ్విని రాధమ్మ,కె.రమాదేవి, శ్రీలక్ష్మి, వి.చంద్రకళ, అంజనమ్మ సమక్షంలో సమర్పించడం సమక్షంలోజరిగింది. మరియు ఇదే రోజు, అన్నదాతలుగా టెక్నోల గోత్రం చల్ల గోపాల్ రెడ్డి w/o చల్ల లలితమ్మ, వారి కుమారులు చెల్లా ప్రశాంత్ కుమార్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, వీరు అన్న ప్రసాద దాతలుగా ముందుకు రావడం జరిగింది. అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో సుమారు 500 మంది భక్తులు పాల్గొని, దుర్గామాత సన్నిధిలో భోజనాలు చేశారు.రంగ రంగ వైభవంగా సరస్వతమ్మ భోజన కార్యక్రమం ప్రసాద లతో, అందరినీ అలరించి ఆశీర్వదించారు. అమ్మవారి పూజలు వైభవంగా జరగడం జరిగింది. ఈ పూజ పురోహితులు భాస్కర్ చర్మ మంచి పురోహితముతో అమ్మవారి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మరియు భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ఎంబీబీయస్ సీటు సాధించిన విద్యార్థినిని సన్మానించిన

సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి



**సెప్టెంబర్ – ప్రజా స్వేచ్ఛ**

వనపర్తి పట్టణం టీచర్స్ కాలనికి చెందిన సుగుర్ సురేందర్ మేస్త్రి, మనుమరాలు శ్రీ లక్ష్మి ఎంబిబియస్ సీటు సాధించారు. సోమవారం రోజు మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని అభినందించారు. మాజీ మంత్రిగారి వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,, నందిమల్ల అశోక్, కంచ రవి,సూర్యవంశం గిరి, జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము, రామకృష్ణ,ఆరిఫ్, మంద రాము,అనపటి రాము, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## లోక్ సభ సభ్యులు సుఖ్జిందర్ సింగ్ రంధావా కు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజా స్వేచ్ఛ షాద్ నగర్ ప్రతినిధి**

కొత్తూరు లో పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు, ప్రస్తుత రాజస్థాన్ ఏఐసీసీ ఇంచార్జ్&లోక్ సభ సభ్యులు సుఖ్జిందర్ సింగ్ రంధావా కి స్వాగతం పలికిన స్థానిక శాసన సభ్యులు,ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అగ్గనూర్ బస్వం,మైనారిటీ నాయకుడు మహమ్మద్ ఇబ్రహీం షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,గంగమోని సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లపు కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించిన

-డాక్టర్.జిల్లెల. చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు



**వనపర్తి జిల్లా ప్రతినిధి.– ప్రజా స్వేచ్ఛ**

వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఏఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున, వాళ్ళ పెదనాన్న కొడుకు ఎల్లపు కుమార్ హాట్ స్టోక్ కు గురై మరణించిన విషయం తెలుసుకున్న, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.జిల్లెల.చిన్నారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఎల్లపు కుమార్ లేని బాధ నుంచి కోలుకొని ధైర్యంగా ఉండాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు.పరామర్శించిన వారిలో,వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఏఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున,నరేందర్,కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కెసిఆర్ బొమ్మతో సద్దుల బతుకమ్మ ఆటలు ఆడిన మహిళలు

**ప్రజా స్వేచ్ఛ**

**సెప్టెంబర్ 29 ఘట్కేసర్ ప్రతినిధి**

మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిది రాజీవ్ గృహ కల్ప లో సద్దుల బతుకమ్మ సంబరాలలో మహిళలు కేసీఆర్ బొమ్మతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు బతుకమ్మ పాటలతోపాటు కేసీఆర్ పాటలకు డాన్సులు చేశారు



# ముగ్గురు పిల్లలుంటే అనర్హులే




హైదరాబాద్ - ప్రజా స్వేచ్ఛ

స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్నవారికి కూడా పోటీ చేసే అవకాశం ఇవ్వాలనే అభ్యర్థన గురించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఎక్కడ కూడా ప్రస్తావించలేదు. దీంతో ముగ్గురు పిల్లలున్న వారు ఎన్నికల్లో పోటీచేసే వీలు లేదన్నది స్పష్టమైంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో స్థానిక సంస్థల్లో ముగ్గురు పిల్లలున్నవారు పోటీచేయడానికి వీలులేదనే నిబంధనను తీసుకొచ్చింది. దీంతో మూడు దశాబ్దాలుగా ముగ్గురు పిల్లలు ఉన్నవారు పోటీకి దూరంగా ఉండాల్సి వస్తున్నది. తాజాగా ఏపీ ప్రభుత్వం ఈ నిబంధనను ఎత్తేసింది. ముగ్గురు పిల్లలున్నవారికి కూడా అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించింది. తెలంగాణలోనూ అదే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని ఆశావాహులు ఆశించారు. ఈ విషయం మంత్రి సీతక్క కూడా



హామీనిచ్చారు. కానీ, ముగ్గురు పిల్లలున్నవారు పోటీచేసే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఎక్కడా పొందుపర్చలేదు. దీంతో ఈసారి వారికి నిరాశే ఎదురైనట్టు అయింది.

## అమ్మ వారి పూజా కార్యక్రమాలలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



ప్రజా స్వేచ్ఛ-శేరిలింగంపల్లి

పటాన్ చెరు లో శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో దసరా పండుగ సందర్బంగా పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అనంతరం శేరిలింగంపల్లి డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ లో ఉత్సవ కమిటీ వారు ప్రతిష్టించిన దేవి అమ్మవారిని దర్శించుకుని అన్నసమారాధనలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ సందర్బంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు శ్రీ సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారని అన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రారధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరేశంగౌడ్, మాజీ కార్పొరేటర్ సపన్న దేవ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, లింగారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ రాంబాబు, రమేష్, రవీంద్ర చారీ, రాజు,అజ్జు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సింగూరు గేట్లు ఎత్తివేత

ముంపు ప్రాంత వాసులకు హెచ్చరిక"



ప్రజా స్వేచ్ఛ-మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా: రూరల్ సిఐ జడ్జ్, నేటి వాస్తవాలు ప్రతినిధితో సోమవారం నాడు ఆయన మాట్లాడుతూ, సింగూరు ప్రాజెక్టు గేట్లు ఎత్తడం వల్ల భారీగా నీటి ప్రవాహం కొనసాగుతోంది. ప్రాజెక్టు నుండి సుమారు 124 క్యూసెక్కుల నీరు విడుదలవుతున్న నేపథ్యంలో, పలు ప్రాంతాల్లో ముంపు పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ పరిణామాన్ని దృష్టిలో పెట్టుకొని, ముంపు ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.అత్యవసరమయిన సందర్భాలను తప్పించి ఇతర ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని కోరుతున్నారు. ఎడుపాయల అమ్మవారి దర్శనానికి భక్తులు తాత్కాలికంగా వెళ్లకూడదని, భక్తులు యాత్రలను వాయిదా వేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. అలాగే, ఎల్లాపూర్ బిర్జి పై నుంచి భారీగా నీరు పోవడం వలన మెదక్ - బాడీ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. కొల్చారం మండలంలోని పోతన శెట్టిపల్లి చౌరస్తా వద్ద మూడవ బ్రిడ్జి పై నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో ప్రమాదావకాశం ఉందని, అక్కడ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మెదక్ రూరల్ సీఐ జడ్జ్ తెలిపారు.ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అధికారులు జారీ చేసిన సూచనలను పాటించాలని అధికారులు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నారు.


## ఎమ్మెల్యే జిఎంఆర్ అధ్వర్యంలో... పటాన్చెరులో అంబరాన్ని అంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు..

**-భారీ సంఖ్యలో హాజరైన మహిళలు**
**-సాకి చెరువు కట్టపైన వెల్లివిరిసిన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు..**
**-అలరించిన జానపద గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు**
**-ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన బిత్తిరి సత్తి**
**-విజేతలకు నగదు బహుమతులు, పట్టు చీరల పంపిణీ**
**-పటాన్చెరు ప్రజలకు ఎల్లప్పటికీ రుణపడి ఉంటాం**
**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

ప్రజా స్వేచ్ఛ- పటాన్ చేరు ప్రతినిధి

సద్దుల బతుకమ్మ సంబరాలు పటాన్చెరులో అంబరాన్ని అంటాయి. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ సంబరాల్లో వేలాదిమంది మహిళలు తమ బతుకమ్మలతో హాజరయ్యారు. ప్రముఖ జానపద, సంగీత గాయకుల ఆధ్వర్యంలోని బృంద సభ్యులు ఆలపించిన బతుకమ్మ గీతాలకు అనుగుణంగా మహిళలు బతుకమ్మ ఆడారు. బిత్తిరి సత్తి హాస్యం అందరినీ అలరించింది. సాయంత్రం ఐదు గంటల ప్రారంభమైన సంబరాలు రాత్రి 11 గంటల వరకు నిర్విరామంగా కొనసాగాయిఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..ప్రపంచంలో ప్రకృతిని ప్రేమిస్తూ..పూలను పూజించే అరుదైన పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. పటాన్చెరు





నియోజకవర్గం నుండి వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించడంలో పటాన్చెరు పట్టణ ప్రజల సహకారం, మద్దతు అత్యంత కీలకమన్నారు. పటాన్చెరు ప్రజలకు జీవితాంతం తమ కుటుంబం రుణపడి ఉంటుందని తెలిపారు. గత 14 సంవత్సరాలుగా బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరి ఆనందంలో పాలుపంచుకుంటున్నామని తెలిపారు అనంతరం ఉత్తమ బతుకమ్మల కు నగదు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి 20 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి 15 వేల రూపాయలు, తృతీయ బహుమతి 10 వేల రూపాయలును విజేతలకు అందించారు. 10 మంది మహిళలకు పట్టు చీరలు అందచేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డిలు కుమార్తె, కోడలు, మనుమరాల్లు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్ ఆధ్వర్యంలో సిఐలు వినాయక రెడ్డి, లాలూ నాయక్ లు బందోబస్తును ఏర్పాటు చేశారు
ఈ కార్యక్రమంలో పట్టణ పుర ప్రముఖులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్మికులకు బట్టల పంపిణీ






ప్రజా స్వేచ్ఛ- ఘట్కేసర్ ప్రతినిధి

మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో రాజీవ్ గృహకల్పలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద నవరాత్రుల పూజలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు సోమవారం రోజు ఉదయం పోచారం మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికులకు ఆడవారికి పట్టు చీరలు మగవారికి ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ పంపిణీ చేశారు.ఈ పంపిని కార్యక్రమంలో ఆర్ జీ కే పెద్దలు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బైరు ఐలయ్య కురుమ ఆర్ జీ కే కాలనీ మాజీ అధ్యక్షులు గోకారం ఆంజనేయులు గౌడ్ పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దేవేందర్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ అధ్యక్షులు శివ చౌదరి కమిటీ సభ్యులు వరికుప్పల బాబురావు బోదాసు సురేష్ నాగరాజు గౌడ్ శివకుమార్ నాయక్ శ్రీను యాదవ్ ఆర్య రాజు శ్రీధర్ రెడ్డి హేండిగా మధు యాది ముదిరాజ్ సతీష్ మధు జలంధర్ దుర్గా పటేల్ కిరణ్ రెడ్డి అజయ్ జాదవ్ సాయి చందు వినయ్ నవీన్ అమీర్ శివ గౌడ్ శ్రావణ్ పయ్యావుల సతీష్ తిరుమలేష్ బ్రిస్లరీ ప్రసాద్ రాహుల్ రమ్మీ సాంబ సోను వినయ్ వర్మ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీకెలో సరస్వతీదేవి రూపంలో దుర్గామాత

ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా మహా చండీ హెూమం



ప్రజా స్వేచ్ఛ- ఘట్కేసర్ ప్రతినిధి

ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో పోచారం మున్సిపాలిటీ రాజీవ్ గృహకల్పలో గత 17 సంవత్సరాలుగా దేవీ నవరాత్రుల ఉత్సవాలు ఎంతో భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.18వ సంవత్సరం కూడా దుర్గామాత మండపం ఏర్పాటు చేసి అమ్మవారి పూజ కార్యక్రమాలు కన్నుల పండుగ నిర్వహిస్తున్నారు అందులో భాగంగా ఎనిమిదో రోజు సోమవారం ఉదయం దుర్గామాత అమ్మవారిని సరస్వతీదేవి రూపంలో అలంకరించి అటుకులు బెల్లం కొబ్బరి నైవేద్యాలుగా సమర్పించింది అమ్మవారి ముందు మహా చండి హెూమం మండప ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ అధ్యక్షులు శివ చౌదరి మరియు కమిటీ సభ్యులు మాలాధారణ స్వాముల తో పాటు కాలనీవాసులు మహిళలు భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొమిరిశెట్టి సాయిబాబా ను అరెస్ట్ చేసిన గచ్చిబౌలి పోలీసులు



ప్రజా స్వేచ్ఛ-శేరిలింగంపల్లి

రెండో దశ మెట్రో రద్దు చేసినందుకు నిరసనగా రెండో దశ మెట్రో శిలా ఫలకం వద్ద భారీగా బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి నిరసన తెలియజేసిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అందుకు గాను సాయిబాబాని అరెస్ట్ చేసిన పోలీస్ డిపార్ట్మెంట్. అరెస్ట్ చేసి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. అనంతరం సాయిబాబా మాట్లాడుతూ మా మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎన్నో ఆశలతో ఐటీ కారిడర్ నుండి మా ప్రాంతం ద్వారా శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు సౌకర్యాన్ని కల్పించారు దీని ద్వారా అనేక ప్రాంతాలకు మా ప్రాంతానికి మెట్రో ద్వారా ప్రయాణం సులభంగా మారుతుంది అని ఆశ పడ్డాము. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నాలెడ్జి సిటీ నుండి ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ మీదుగా కోకాపేట్ నియోపోలీస్ వరకు మాత్రమే ప్రతిపాదించడం విడ్డురం.అదే ఎయిర్ పోర్ట్ కు సౌకర్యం కల్పించాలని నిరసన తెలియజేస్తున్నాము. మళ్ళీ వచ్చేది మా బిఆర్ఎస్ ప్రభుత్వమే మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పాత రూట్ లోనే మెట్రో రైలు సౌకర్యాన్ని కల్పించేలా చేస్తాం.ఈ కార్యక్రమం లో శేరిలింగంపల్లి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజినెస్

## వామ్మో.. చుక్కలు చూపిస్తున్న బంగారం, వెండి ధరలు.. మరోసారి భారీగా పెరిగిన రేట్లు..



గోల్డ్ రేట్ రోజుకో కొత్త రికార్డులను బ్రేక్ చేస్తోంది. సామాన్యులు, మధ్య తరగతి వాళ్లకే కాదు ఓ మోస్తరు ఆదాయమున్న వారికి కూడా అందకుండా దూసుకెళ్తోంది. మన దేశంలో పెళ్లిళ్లతో పాటు శుభకార్యాల అన్నింటిలోనూ బంగారం కొనుగోలు చేయడం అనేది తప్పనిసరి. ఇలాంటి సమయంలో తులం బంగారం ధర ఏకంగా లక్ష 16 వేలు దాటడంతో బంగారు ఆభరణాలు కొనుగోలు చేయడం అనేది కష్టంగా మారింది. బంగారంపై పెట్టుబడులు ఎక్కువ కావడం.. గోల్డ్ రేట్ పెరుగుదలకు కారణమవుతోంది. అయితే రాబోయే రోజుల్లో గోల్డ్ రేటు మరింత పెరిగే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితులలో గోల్డ్ రోజురోజుకు పెరుగుతుండటం.. పసిడి ప్రియులకు ఆందోళన కలిగిస్తోంది.. బంగారం బాటలోనే.. వెండి ధరలు కొనసాగుతున్నాయి.. ఇలా బంగారం, వెండి ధరలు సరికొత్తగా రికార్డులను తిరగరాశాయి.. తాజాగా.. సోమవారం బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి..

**దేశీయంగా బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే..**

24 క్యారెట్ల బంగారం 10 గ్రాములపై రూ.920 మేర ధర పెరిగి.. రూ.1,16,400 కి చేరింది..

22 క్యారెట్ల బంగారం పది గ్రాములపై రూ.850 మేర ధర పెరిగి.. రూ.1,06,700 కి చేరింది.వెండి కిలోపై రూ.1000 మేర ధర పెరిగి.. 1,50,000కి చేరుకుంది.

**తెలుగు రాష్ట్రాల్లో ధరలు ఎలా ఉన్నాయంటే..**

హైదరాబాద్ లో 24 క్యారెట్ల బంగారం ధర పది గ్రాములు రూ.1,16,400 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 1,06,700 ఉంది. కిలో వెండి రూ.1,60,000 లకు చేరుకుంది.

## అప్రమత్తంగా వ్యవహరించిన మదుపరులు.. నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!


బెంచ్‌మార్క్ సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. ఈ వారం చివరలో ఆర్‌బీఐ మనీమానిటరీ పాలసీ కమిటీ నిర్ణయాలను ప్రకటించనున్నది. అయితే, వడ్డీ రేట్లపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది. అయితే, దీనికి ముందు విదేశీ పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నారు. ఈ క్రమంలో మార్కెట్లు స్వల్పంగా అస్థిరతకు గురయ్యారు. యూఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి ఏడు పైసలు తగ్గి ఆల్‌టైమ్ కనిష్ట స్థాయి 88.79 వద్ద ముగిసింది. ఈ క్రమంలో సెన్సెక్స్ 60 పాయింట్లకుపైగా పతనమైంది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ ఉదయం 80,588.77 లాభాల్లో మొదలైంది.మధ్యాహ్నం ఒక్కసారిగా మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. చివరి సెషన్‌లో మార్కెట్లు కోలుకోవడంతో నష్టాలు తగ్గాయి. ఇంట్రాడేలో 80,851.38 పాయింట్ల గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 80,248.84 పాయింట్ల కనిష్టానికి చేరింది. చివరకు 61.52 పాయింట్ల నష్టంతో 80,364.94 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 19.80 పాయింట్లు తగ్గి 24,634.90 వద్దకు ముగిసింది. విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాల కారణంగా నిఫ్టీ



వరుసగా ఏడు ట్రేడింగ్ సెషన్లలో 3శాతానికి పైగా పడిపోయింది. సెన్సెక్స్‌లో మారుతి, యాక్సిస్ బ్యాంక్, ఎల్‌ఎండ్‌టీ, ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్, హిందూస్తాన్ యూనిలీవర్ నష్టపోయాయి. టైటాన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎటర్నల్, ట్రెంట్ లాభాలను ఆర్జించాయి. ఆయిల్ అండ్ గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, ఎనర్జీ, రియాలిటీ రంగాల్లో ఒక్కొక్కటి ఒకశాతం పెరిగాయి, మీడియా ఇండెక్స్ దాదాపు ఒకశాతం తగ్గింది.జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ పరిశోధనా విభాగాధిపతి వినోద్ నాయర్ మాట్లాడుతూ.. దేశీయ మార్కెట్ ఎలాంటి స్థిరత్వం లేకుండా అస్థిరంగా ముగిసిందని పేర్కొన్నారు. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు పెట్టుబడులు ఉపసంహరించుకోవడంతో పెట్టుబడిదారులు జాగ్రత్తపడుతున్నారని పేర్కొన్నారు. యూఎస్-భారత్‌పై వాణిజ్య ఒప్పందంపై స్పష్టత లేకపోవడం, ఐటీ, ఫార్మా ఇండెక్స్‌పై దీర్ఘకాలిక ఒత్తిడి ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఇదిలా ఉండగా.. ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా కోస్పి, షాంఘై ఎస్ఎస్ఈ కాంపోజిట్ ఇండెక్స్, హాంకాంగ్ హాంగ్ సెంగ్ సానుకూలంగా ముగిశాయి. జపాన్ నిక్కీ 225 ఇండెక్స్ పతనమైంది. గ్లోబల్ ఆయిల్ బెంచ్‌మార్క్ బ్రెంట్ ముడి చమురు బ్యారెల్‌కు 1.25 శాతం తగ్గి 69.25 డాలర్లకు చేరుకుంది.

## ఐఫోన్ కంటే తక్కువ ధరకే ఎలక్ట్రిక్ స్కూటర్! ఫ్లిప్‌కార్ట్ బంపర్ ఆఫర్!

పండక్కి కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ కొనాలనుకునేవాళ్లు ఫ్లిప్ కార్ట్ లో ఉన్న ఈ డిస్కౌంట్ ను మిస్ చేసుకోవద్దు. పాపులర్ ఈవీ కంపెనీ అయిన ఆంపియర్ నుంచి రీసెంట్ గా మాగ్నస్ అనే స్కూటర్ లాంచ్ అయింది. ఈ స్కూటర్ పై ఇప్పుడు రూ. 20 వేల డిస్కౌంట్ లభిస్తుంది.




**ఆఫర్ డీటెయిల్స్**

ఆంపియర్ మాగ్నస్ నియో ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూమ్ ధర సుమారు రూ. 90 వేల వరకూ ఉంది. అయితే ఫ్లిప్ కార్ట్ సేల్ లో ఇది రూ. 81,999కే లభిస్తోంది. ఒకవేళ మీరు ఐసీఐసీఐ లేదా యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డు ద్వారా కొనుగోలు చేస్తే అదనంగా మరో రూ.11 వేల వరకూ డిస్కౌంట్ లభిస్తుంది. మొత్తంగా ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ను రూ. 70 వేలకి సొంతం చేసుకోవచ్చు. ఒకవేల మీ దగ్గర క్రెడిట్ కార్డ్ లేకపోతే యూపీఐ పేమెంట్ ద్వారా కనీసం రూ.7 వేల వరకూ మరొక డిస్కౌంట్ పొందొచ్చు. ఎలా చూసుకున్నా ఇది మాత్రం మంచి ఆఫర్ అనే చెప్పాలి. ఫ్లిప్ కార్ట్ లో ఉన్న ఐఫోన్, శాంసంగ్, వివో వంటి ప్రీమియం ఫోన్స్ ధరల కంటే తక్కువ ధరకే ఎలక్ట్రిక్ స్కూటర్ లభిస్తుంది.

**ఫీచర్స్**

ఇక ఈవీ ఫీచర్ల విషయానికొస్తే.. ఇది 2.5 కిలో వాట్ బ్యాటరీ సామర్థ్యంతో వస్తుంది. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 90 కిలోమీటర్లు వరకూ వెళ్తుంది. టాప్ స్పీడ్ గంటకు 65 కిలోమీటర్లు. ఫుల్ ఛార్జ్ అవ్వడానికి సుమారు 5 గంటలు పడుతుంది. 3.5 ఇంచెస్ డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ కన్సోల్ ఉంటుంది. ఐపీ 67 వాటర్ ప్రూఫ్ రేటింగ్ ఉంటుంది.

# స్పోర్ట్స్

## నేటి నుంచే ఉమెన్స్ వన్డే వరల్డ్ కప్

**సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న భారత్, శ్రీలంక**
**ఆతిథ్య జట్లదే మొదటి ఆట**
**మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసారాలు టీవీలో స్టార్ స్పోర్ట్స్, మొబైల్‌లో జియో హాట్‌స్టార్‌లో చూడొచ్చు**

**గువహతి**

క్రికెట్ అభిమానులకు ఉర్రూతలూగించేందుకు మరో ప్రతిష్టాత్మక ఐసీసీ ఈవెంట్ సిద్ధమైంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న మహిళల వన్డే ప్రపంచకప్‌నకు నేడు (మంగళవారం) తెరలేవనుంది. నేటి (సెప్టెంబర్ 30) నుంచి గువహతి వేదికగా మొదలుకానున్న ఈ మెగా ఈవెంట్ 34 రోజుల పాటు సాగి నవంబర్ 2తో ముగుస్తుంది. 13వ ఎడిషన్‌గా సాగనున్న ఈ టోర్నీలో మొత్తం 8 జట్లు (భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్) టైటిల్ కోసం తలపడనున్నాయి. 50 ఓవర్ల ఫార్మాట్‌లో సాగనున్న ఈ టోర్నీలో మొత్తం 31 మ్యాచ్‌లు జరుగుతాయి. రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో సాగే ప్రపంచకప్‌లో గ్రూప్ దశలో ఒక జట్టు ఇతర జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడాల్సి ఉంటుంది. గ్రూప్ దశ ముగిశాక టాప్-4లో నిలిచిన జట్లు సెమీస్‌కు అర్హత



సాధిస్తాయి.అక్టోబర్ 29, 30న సెమీస్ మ్యాచ్‌లు జరగాల్సి ఉండగా నవంబర్ 2న ఫైనల్ జరుగుతుంది. సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్థాన్ జట్టు తమ మ్యాచ్‌లన్నీ శ్రీలంకలోనే ఆడనుంది. ఒకవేళ పాక్ గనక సెమీస్‌తో పాటు ఫైనల్స్‌కు అర్హత సాధిస్తే ఆ మ్యాచ్‌లను కొలంబోలోనే నిర్వహించనున్నారు. మ్యాచ్‌లన్నీ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటలకు మొదలవుతాయి. టోర్నమెంట్‌లో మొదటి మ్యాచ్ భారత్, శ్రీలంక మధ్య గువహతిలో జరుగుతుంది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో కొలంబో వేదికగా అక్టోబర్ 05న టీమ్‌ఇండియా తమ రెండో మ్యాచ్ ఆడనుంది.

**భారత్ సాధించేనా?**

పురుషుల క్రికెట్‌లో పలుమార్లు ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన భారత జట్టు మహిళల క్రికెట్‌లో మాత్రం ఒక్కసారి కూడా ఆ ఘనతను సాధించలేకపోయింది. 2005, 2017 ప్రపంచకప్‌లలో ఫైనల్స్ చేరినా తుది మెట్టు వద్ద తడబడి టైటిల్స్ కోల్పోయింది. కానీ గతంతో పోల్చితే భారత మహిళల క్రికెట్ జట్టు ఎంతో మెరుగైంది. స్వదేశంలో చరిత్ర సృష్టించడానికి మన అమ్మాయిలకు ఇది సువర్ణావకాశం. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) పుణ్యమా అని యువ క్రికెటర్లు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతూ ప్రత్యర్థులను బెంబేలెత్తిస్తున్నారు.దాదాపు కెరీర్ చివరి దశలో ఉన్న కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు ఈ టోర్నీ ఎంతో కీలకం. ద్వైపాక్షిక సిరీస్‌లతో పాటు డబ్ల్యూపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌ను రెండుసార్లు విజేతగా నిలిపిన హర్మన్.. ఎన్నో ఏండ్లుగా ఊరిస్తున్న ఐసీసీ ట్రోఫీని సాధించాలనే పట్టుదలతో ఉంది. స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, రేణుకా సింగ్ ఠాకూర్, దీప్తి శర్మ, రాధా యాదవ్, రిచా ఘోష్, ప్రతీక రావల్ వంటి స్టార్‌లతో భారత్ మెరుగ్గానే కనిపిస్తున్నది. సొంతగడ్డపై ఆడుతుండటం హర్మన్‌ప్రీత్ సేనకు సానుకూలాంశం కాగా కీలక మ్యాచ్‌లలో ఒత్తిడికి తలొగ్గే సమస్య నుంచి బయటపడితేనే భారత్ టైటిల్ ఆశలు నెరవేరుతాయి.

## ఆసియా కప్‌లో విధ్వంసం. పెళ్లికి ముందే సోదరి కలను నిజం చేశాడుగా..!


ఆసియా కప్‌లో భారత క్రికెటర్ అభిషేక్ శర్మ కొనసాగించిన విధ్వంసం మామూలుది కాదు. పవర్ ప్లేలో మెరుపు బ్యాటింగ్‌తో భారత జట్టు విజయాల్లో కీలకమయ్యాడీ ఓపెనర్. ఫైనల్లో విఫలమైనా.. మూడు హాఫ్ సెంచరీలతో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు అందుకున్నాడీ యంగ్‌స్టర్. ఈ మెగా టోర్నీలో అభిషేక్ ఆటకు అభిమానులు ఫిదా అయిపోగా.. అతడి కుటుంబ సభ్యులు పట్టలేనంత సంతోషంలో ఉన్నారు. అభిషేక్ సోదరి కోమల్ శర్మ అయితే తెగ సంబురపడిపోతోంది. తన పెళ్లికి ముందే ట్రోఫీ కలను సాకారం చేశాడని ఆమె పొంగిపోతోంది.'మా సోదరుడు అభిషేక్ ఆసియా కప్ ట్రోఫీ విజేతగా నిలిచినందుకు చాలా గర్వంగా ఉంది. టోర్నీ




ఆసాంతం అతడు చాలా గొప్పగా ఆడాడు. నా పెళ్లికి ముందు ఇలాంటి బహుమతి అందుకోవాలని ఆశించాను. అనుకున్నట్టే అభిషేక్ నా కలను నిజం చేశాడు. టోర్నీ ఆరంభానికి ముందే టీమిండియా విజేతగా నిలుస్తుందని నాకు తెలుసు' అని కోమల్ వెల్లడించింది.ఆసియా కప్‌లో అభిషేక్ ప్రదర్శన పట్ల అతడి తల్లి మంజు శర్మ సైతం ఆనందంతో ఉంది. తమకు అందరూ శుభాకాంక్షలు చెబుతున్నారని, తమ కుమారుడిని చూస్తే చాలా గర్వంగా ఉందని ఆమె తెలిపింది. ఆసియా కప్‌లో 200 స్ట్రయిక్ రేటుతో విరుచుకుపడిన అభి.. 314 రన్స్‌తో టాప్ స్కోరర్ గా అవతరించాడు. కోమల్‌కు ఇటీవలే లోవిష్ ఒబెరాయ్‌తో నిశ్చితార్థం జరిగింది.

## హైదరాబాద్‌కు ఆసియా కప్ హీరో.

### ఘన స్వాగతం పలికిన అభిమానులు





ఆసియా కప్ ఫైనల్ హీరో తిలక్ వర్మ స్వదేశం చేరుకున్నాడు. పాకిస్థాన్‌పై ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడి జట్టును గెలిపించిన అతడు సోమవారం హైదరాబాద్ విమానాశ్రయం లో దిగాడు. దాంతో.. ఈ స్టార్ క్రికెటర్‌కు అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఆసియా కప్ హీరోను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ సోని బాల దేవీ సన్మానించారు. తిలక్‌ను చూసేందుకు ఫ్యాన్స్ పోటీ పడ్డారు. కారులో ఎక్కిన తర్వాత టీమిండియా స్టార్ అందరికీ అభివాదం చేస్తూ ముందుకెళ్లాడు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరలవుతోంది

**గుర్తిండిపోయే ఇన్నింగ్స్**

ఆద్యంతం ఉత్కంఠగా సాగిన ఆసియా కప్ ఫైనల్లో తిలక్ కలకాలం గుర్తిండిపోయే ఇన్నింగ్స్ ఆడాడు. పాక్ నిర్దేశించిన 147 పరుగుల ఛేదనలో 20కే మూడు కీలక వికెట్లు పడినవేళ క్రీజులోకి వచ్చిన ఈ లెఫ్ట్ హ్యాండర్ జట్టును గెలిపించే బాధ్యత తీసుకున్నాడు. సంజూ శాంసన్(24), శివం దూబే(33)లతో కీలక భాగస్వామ్యం నెలకొల్పిన తిలక్.. హ్యారిస్ రవుఫ్ వేసిన 19వ ఓవర్లో సిక్సర్‌తో జట్టు విజయాన్ని ఖాయం చేశాడు. చివరి ఓవర్లో రింకూ సింగ్ బౌండరీతో టీమిండియా ఐదు వికెట్లతో పాక్‌ను చిత్తు చేసి తొమ్మిదోసారి ఛాంపియన్‌గా నిలిచింది.




# ఫన్, సీరియస్ ఎలిమెంట్స్‌తో రాజాసాబ్ ట్రైలర్..

## ప్రభాస్ ఫ్యాన్స్‌కు పండగే

టాలీవుడ్ దర్శకుడు మారుతి-గ్లోబల్ స్టార్ ప్రభాస్ కాంబోలో వస్తోన్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ రాజాసాబ్ . హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తున్న ఈ మూవీలో మాళవిక మోహనన్ , ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్, రిద్ధికుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ట్రైలర్‌ను లాంచ్ చేశారు మేకర్స్.కామెడీ, లవ్, రొమాన్స్, హార్రర్ లాంటి ఎలిమెంట్స్‌తో రాజాసాబ్ ఉండబోతుందన్నట్టు ట్రైలర్ హింట్ ఇచ్చేస్తుంది. మారుతి ప్రభాస్ నుంచి అభిమానులు ఆశించే అన్ని రకాల ఎంటర్‌టైన్‌మెంట్‌ను సినిమాలో చూపించబోతున్నట్టు అర్థమవుతోంది. రాజాసాబ్ సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీలో ప్రభాస్ ఇంట్రో సాంగ్‌ను మారుతి టీం ప్రభాస్ బర్త్ డే సందర్భంగా అక్టోబర్ 23న గ్రాండ్‌గా లాంచ్ చేయనుంది. ఇప్పటికే లాంచ్ చేసిన రాజాసాబ్ గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతూ నయా లుక్‌లో కనిపిస్తూ అభిమానులకు విజువల్ ట్రీట్ ఇస్తున్నాడు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. రాజాసాబ్‌లో సంజయ్ దత్ సంజూబాబా పాత్రలో కనిపించబోతున్నాడని తెలియజేస్తూ రిలీజ్ చేసిన పోస్టర్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది.

# ఆ జ్ఞాపకాలను మోయడం మానేశాను..

## అదే నిజమైన ప్రేమ అని అర్థం చేసుకున్నా.. సమంత..

టాలీవుడ్ టాప్ హీరోయిన్ సమంత గురించి చెప్పక్కర్లేదు. ఒకప్పుడు బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరించిన ఆమె.. ఇప్పుడు సినిమాలు తగ్గించేసింది. ఇదిలా ఉంటే.. తాజాగా తన ఇన్ స్టాలో షేర్ చేసిన పోస్ట్ తెగ వైరలవుతుంది. అందులో తనకు నిజమైన ప్రేమ గురించి ఎవరూ చెప్పలేదని తెలిపారు.ముప్పై ఏళ్లలో మహిళలు చూసే ప్రతి విషయం భిన్నంగా ఉంటుందని అన్నారు. 20-30 ఏళ్ల మధ్య ఆలోచనల గురించి తన పోస్టులో రాసుకొచ్చారు. "నేను , నా మేకప్ ఆర్టిస్ట్ తాజాగా ఎన్నో విషయాల గురించి చర్చించుకున్నాం. ఆ చర్చ నన్ను ఆలోచింపజేసింది. ముప్పై ఏళ్ల తర్వాత మీరు ప్రపంచాన్ని చూసే తీరు మారుతుంది."""మీ అందం, అన్నింట్లోనూ మార్పు వస్తుంది. అందుకే జీవితాన్ని ఆస్వాదించాలంటే ఇరవైలలోనూ ఏదైనా చేయాలి. లేదంటే మీకు ప్రతి దానికి సమయం మించిపోయినట్లు అనిపిస్తుంది. 20 ఏళ్ల వయసులో నేను గుర్తింపు కోసం ఆరాటపడ్డాను. ఆ మసంయలో నేను ఎంత కోల్పోయానో ఎవరికీ తెలియదు.""నిజమైన ప్రేమ మనలోనే ఉంటుందని.. అది బయట నుంచి రాదనే విషయాన్ని ఎవరూ చెప్పలేదు. మనల్ని మనం ప్రేమించుకోవడమే నిజమై ప్రేమ అని తర్వాత అర్థం చేసుకున్నాను. ఇప్పుడు నేను ముప్పై ఉన్నాను. నా ఆలోచనా విధానాన్ని మార్చుకున్నాను.నేను గతంలో చేసిన తప్పుల తాలూకు జ్ఞాపకాలను మోయడం మానేశను. అన్నిటి వెంట పరుగులు పెట్టడం ఆపేశాను. ప్రతి అమ్మాయి కూడా ఇలనే ఉండాలని కోరుకుంటున్నాను. పరుగులు తీయడం ఆపేసి జీవితాన్ని ఆస్వాదించాలని ఆశిస్తున్నాను. అప్పుడే మీరు స్వేచ్ఛగా జీవించగలరు' అంటూ తన పోస్టులో రాసుకొచ్చింది.





# క్యూట్ ఫొటోలు షేర్ చేసిన రీతూ వర్మ

తెలుగమ్మాయి రీతూ వర్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన ఈ భామ ఇప్పుడు హీరోయిన్‌గా మారిన సినిమాలు చేస్తోంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ వరుసగా సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. కెరీర్ బిగినింగ్ లో పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటించింది ఈ భామ. ఆతర్వాత సినిమాల్లోకి వచ్చింది. ఎన్టీఆర్ హీరోగా నటించిన బాద్షా సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా హీరోయిన్ చెల్లి పాత్రలో మెరిసింది. ఆ తర్వాత కొంత గ్యాప్ ఇచ్చింది. ఇక హీరోయిన్ గా మారి తొలి సినిమాతోనే ఆకట్టుకుంది. 2013లో ప్రేమ ఇష్క్ కాదల్ అనే సినిమాలో హీరోయిన్ గా చేసింది రీతూ వర్మ. ఈ సినిమా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోకపోయినా.. ఈ చిన్నది తన నటనతో మెప్పించింది. ఆతర్వాత నా రాకుమారుడు, ఎవడే సుబ్రహ్మణ్యం సినిమాల్లో హీరోయిన్ గా చేసి ఆకట్టుకుంది. ఇక 2016లో వచ్చిన పెళ్ళిచూపులు సినిమా ఈ బ్యూటీకి మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది. ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది. నిన్నిలా నిన్నిలా, టక్ జగదీష్, ఒకే ఒక జీవితం, కణం, ఆకాశం, మార్క్ ఆంటోని సినిమాలు చేసింది. ఈ భామ నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాల ఎంచుకుంటూ రాణిస్తుంది. ఇటీవలే శ్రీవిష్ణుతో స్వాగ్ , సందీప్ కిషన్ తో మజాకా సినిమాలు చేసింది. ఈ రెండు సినిమా అంతగా ఆకట్టుకోకపోయినా యావరేజ్ గా మిగిలాయి. ఇప్పుడు ఈ చిన్నది ఓ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందు రానుంది. దేవిక అండ్ డానీ అనే టైటిల్ తో ఈ వెబ్ సిరీస్ రానుంది. ఈ క్రమంలోనే రీతూ వర్మ కొన్ని క్రేజీ ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంది. ఈ ఫోటోలు నెటిజన్స్ ను కట్టిపడేస్తున్నాయి.

# నేచురల్స్ లుక్స్‌లో డింపుల్‌హయతి



అందం అభినయం ఉన్నా కూడా చాలా మంది హీరోయిన్స్ అదృష్టం కలిసి రాక రేస్ లో వెనకపడుతున్నారు. సినిమా అవకాశాలు అందుకుంటున్నా కూడా సరైన హిట్స్ లేక స్టార్ డమ్ తెచ్చుకోలేకపోతున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నప్పటికీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేక పోతున్నారు. వారిలో డింపుల్ హయాతి ఒకరు. అందం అభినయం ఉన్న ఈ గ్లామర్ బ్యూటీ తన వయ్యారంతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ఇక తెలుగు, తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసింది. కానీ అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. హీరోయిన్ గానే కాదు.. గెస్ట్ రోల్స్ చేసింది. అలాగే స్పెషల్ సాంగ్ కూడా చేసింది.. అయినా స్టార్ డమ్ అందుకోలేకపోయింది. డింపుల్ హయాతి 2017లో 'గల్ఫ్' సినిమాతో సినీరంగంలోకి వచ్చింది. ఆతర్వాత 2019లో యురేక సినిమాలో నటించింది. అయినా కూడా గుర్తింపు రాలేదు. అదే సమయంలో వరుణ్ తేజ్ నటించిన 'గద్దలకొండ గణేష్' సినిమాలో 'జర్ర జర్ర ' పాటలో నటించింది. ఈ పాటలో హాట్ లుక్ లో మెరిసి ఆకట్టుకుంది. ఆతర్వాత రవితేజ నటించిన ఖిలాడీ సినిమాలో మరోసారి తన గ్లామర్ తో ఆకట్టుకుంది. చివరిగా రామబాణం అనే సినిమాలో కనిపించింది. కానీ ఈ సినిమా కూడా హిట్ అవ్వలేదు. ఇక ఇప్పుడు యంగ్ హీరో శర్వానంద్ తో కలిసి నటిస్తుంది డింపుల్. బోగి అనే టైటిల్ తో తెరకెక్కుతున్న సినిమాలో డింపుల్ హీరోయిన్ గా ఎంపికైంది. ఇటీవలే ఈ సినిమా నుంచి గ్లింప్స్ విడుదల చేశారు. ఈ సినిమా పై డింపుల్ ఆశలు పెట్టుకుంది. ఈ సినిమాతో ఈ ముద్దుగుమ్మ మంచి విజయాన్ని అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. మరి ఈ చిన్నదానికి హిట్ అందుతుందేమో చూడాలి. సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492